జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 31 మే 2026 సంపుటి : 01 సంచిక : 67 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

- త్రివిధ దళాలు అలర్ట్ అన్న ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది!
- భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోంది
- కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉంది




## డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం

- మెరిట్ ఆధారంగానే నియామకాలు: కోన శశిధర్
- డీఎస్సీ ఎంపికలో అర్హత ఉన్నవారిని ఎవరినీ పక్కనపెట్టలేదన్న విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్
- డీఎస్సీ నోటిఫికేషన్‌ను అడ్డుకునేందుకు 241 కేసులు వేసినా కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడి

**అమరావతి**

మెగా డీఎస్సీ-2025 నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. 2018 తర్వాత మళ్లీ 2025లో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్?ను అడ్డుకునేందుకు 241 కేసులు వేసినా రికార్డు టైంలో 148 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేశామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఒకే సబ్జెక్టుకు వివిధ తేదీల్లో పరీక్షలు నిర్వహించడంతో వేర్వేరు పేపర్లే ఉంటాయని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ వివరించారు. ఒక్కో సబ్జెక్టుకు సుమారు 3 వేల ప్రశ్నలతో క్వశ్చన్ బ్యాంకు రూపొందించామని కోన శశిధర్ తెలిపారు. - మిగతా 3లో

# తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే



- గొడ్డలితో రాజకీయాలు చేస్తారా?
- ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యానికి పనికిరారు: సీఎం చంద్రబాబు
- సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారన్న చంద్రబాబు
- ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని వ్యాఖ్య
- ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు
- తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై..
- తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది.

**అమరావతి**

గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు.'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్?, ఎన్డీయే ఎగైన్? అండ్ ఎగైన్?' అనేది కూడా ప్రజల నినాదంగా మారుతోందని వెల్లడించారు. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు తనకు కూడా కొన్ని తెలియవన్నారు. 30 ఏళ్ల క్రితమే కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యంపై వేసిన పుస్తకాన్ని ఇప్పుడు అందరూ చదువుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. నక్సలైట్లు గన్‌తో రాజ్యాధికారాన్ని సాధించలేరని చంద్రబాబు - మిగతా 3లో



## "విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే

- ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేరు"
- మోదీపై రాహుల్ విమర్శలు
- దేశంలో విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది
- దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉంది
- కేజ్రీవాల్ ఘాటు వ్యాఖ్యలు

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి



- విపక్షాల విమర్శల వేళ సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- గత కొంతకాలంగా ఎస్ఐఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు
- సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు"



## రేపు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాల్వలకు నీటి విడుదల

- తూ.గో. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం
- రేపు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాల్వలకు నీటి విడుదలకు నిర్ణయం
- దశల వారీగా కాల్వలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయం

**అమరావతి**

ధవళేశ్వరం బ్యారేజీ నుంచి డెల్టా కాలువల్లోకి సాగునీటిని రేపటి నుంచి విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా, ముందస్తు ఖరీఫ్ సీజన్ కోసం నీటిని విడుదల చేసే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. కాలువలపై మరమ్మతు పనులు కొనసాగుతున్న దృష్ట్యా, డెల్టా కాలువలకు నీటిని దశలవారీగా విడుదల చేయాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. వివిధ కాలువల నిర్దిష్ట పరిస్థితులను బట్టి, ఆయా కాలువలకు నీటి విడుదల ప్రక్రియ దశలవారీగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశమైంది. ఈ సమావేశంలో తూర్పు గోదావరి - మిగతా 3లో

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

- ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్‌ధామ్ యాత్ర
- కేధార్‌నాథ్ ధామ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు
- ఆ నడక మార్గంలో భారీగా రద్దీ
- దీంతో ఇబ్బంది పడుతున్న వృద్ధ భక్తులు, చిన్నారులు



## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్ బీభత్సం

- పట్టపగలే చిమ్మచీకట్లు!
- రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో చెలరేగిన ఇసుక తుఫాన్
- ఆ తరువాత కురిసిన భారీ వడగళ్ల వాన





## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

- జూన్ 3న ప్రమాణస్వీకారం
- జూన్ 3న డీకే ప్రమాణస్వీకారం
- స్వయంగా ప్రకటించిన కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

# దేశంలో విభిన్నంగా చెత్త సేకరణ విధానం

- జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్'ను సందర్శించిన పవన్
- పనితీరు, నిర్వహణపై ఆరా
- జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శించిన పవన్
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి తయారు చేస్తున్న జిందాల్ ప్లాంట్



**పల్నాడు**

ఒక క్రమపద్ధతిలో చెత్తను సేకరిస్తే, దాని వినియోగం ద్వారా అద్భుతాలు చేయవచ్చని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌ను ఆయన సందర్శించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రక్రియను ఆసాంతం పరిశీలించారు. చెత్తను ఎలా వేరు చేస్తారు దాన్ని ప్లాంట్‌లో ఎలా శుద్ధి చేస్తారు దేనికి ఉపయోగిస్తారనే విషయాలను ప్లాంట్ ప్రతినిధులు పవన్‌కు వివరించారు. ముఖ్యంగా చెత్తను బాయిలర్లలో మండించడం ద్వారా విద్యుత్ తయారీ ఎలా జరుగుతుంది చివరికి బూడిదను ఇటుకల తయారీకి ఎలా వినియోగించుకోవచ్చు అనే విషయాలను ప్లాంట్ ప్రతినిధులు పవన్‌కు - మిగతా 3లో

# దేశంలో విభిన్నంగా చెత్త సేకరణ విధానం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఈ సందర్భంగా ఏపీకి చెత్త సేకరణ విషయంలో ఉన్న అవకాశాలను జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ఆపరేషన్స్ హెడ్ ఎంవీ చారి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?కు వివరించారు.

రాష్ట్రంలో రోజువారీగా 7200 టన్నుల పొడి చెత్త ఉత్పత్తవుతుంది. కొండవీడు జిందాల్ ప్లాంట్ సామర్థ్యం రోజువారీ 1400 టన్నుల పొడి చెత్తను ప్రాసెస్ చేసి, సగటున 20 మెగావాట్ల విద్యుత్?ను ఉత్పత్తి చేస్తోంది. దాన్ని రాష్ట్ర విద్యుత్ గ్రిడ్?తో అనుసంధానం చేసి, ఏపీ ఇంధన అవసరాలు తీరుస్తోంది. విశాఖలోనూ జిందాల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర రీజియన్ చెత్తను సేకరించి 15 మెగావాట్ల కరెంట్? ఉత్పత్తి చేస్తోంది. ఈ తరహా ప్లాంట్లను రాష్ట్రంలో మరో ఆరు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పవన్ కల్యాణ్? తెలిపారు. కాకినాడలో ఇప్పటికే పనులు మొదలు కాగా, నెల్లూరు, వైఎస్సార్ కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో కూడా త్వరలో ఏర్పాటు చేసేందుకు సర్కార్? సుముఖంగా ఉన్నట్లు స్పష్టంచేశారు.

బయో మిథలైజేషన్ ప్లాంట్ల నుంచి బయో గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చని ప్లాంట్ ప్రతినిధులు తెలిపారు. పూలు, పండ్లు, కూరగాయాలు, ఆహార వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి దాని ద్వారా కూడా గ్యాస్ ఉత్పత్తి చేయొచ్చని చెప్పారు. అయితే చెత్త సేకరణ దానిని వేరు చేయడంపై కసరత్తు జరగాలని ఉప ముఖ్యమంత్రి దృష్టికి ప్లాంట్ ప్రతినిధులు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన పవన్ ?చెత్తను వేరు చేయడం, వివిధ మార్గాల్లో ఉపయోగించుకోవడం ప్రధానమన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన రావాలని అభిప్రాయపడ్డారు.

'గోదావరి పుష్కరాలను కాలుష్యరహితంగా నిర్వహించాలనే పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఉంది. గోదావరిలో కలుస్తున్న వ్యర్థాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని భావిస్తున్నాం. ముఖ్యంగా చెత్త నిర్వహణకు జిందాల్ అనుసరిస్తున్న విధానాన్ని అమలు చేస్తాం. గోదావరి పుష్కరాలకు సంబంధించి 268 పంచాయతీలు ప్రత్యక్షంగా భాగస్వామ్యమవుతాయి. ఈ పంచాయతీల్లో చెత్త నిర్వహణ అనేది చాలా కీలకం. నదిలోకి వ్యర్థాలను విడుదల



చేయకుండా, దానిని అందంగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దడం మీద పంచాయతీల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని' నిర్ణయించినట్టు పవన్ వివరించారు.

సింగపూర్?లో వినియోగించే విద్యుత్?లో 2.8 శాతం చెత్త నుంచి ఉత్పత్తవుతుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కానీ మన దేశంలో చెత్త సేకరణ విధానం విభిన్నంగా ఉంటుందని గుర్తు చేశారు. సింగపూర్ టాంజాంగ్ టెర్మినల్లో చెత్తను వేరు చేసే ప్రక్రియ చాలా పద్ధతిగా జరుగుతుందన్నారు. అలాంటిది విశాఖపట్నం పోర్టులో కూడా అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మన దేశంలో మధ్యప్రదేశ్?లోని ఇండోర్ నగరపాలక సంస్థ చెత్త సేకరణ విధానం ఆదర్శంగా ఉందని తెలిపారు. చెత్తను ప్రజల దగ్గర నుంచి సేకరించడంతో పాటు వినియోగం వరకు స్ఫూర్తిగా నిలుస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. 'ఇండోర్ వేస్ట్ మేనేజ్మెంట్ మోడల్ రాష్ట్రంలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు ఆదర్శం కావాలి. ఏపీని డంపింగ్ యార్డు రహితంగా తీర్చిదిద్దాలంటే వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్స్? మరిన్ని అవసరం. ప్రతి 100 కిలోమీటర్లకు ఒక ప్లాంట్ ఉండటం ద్వారా ఆయా నగరపాలక, మున్సిపాలిటీల చెత్తతో పాటు చుట్టుపక్కలున్న గ్రామ పంచాయతీల ద్వారా కూడా చెత్తను సులభంగా సేకరించే అవకాశం ఉందని' పవన్ పేర్కొన్నారు.

ఒక మెగావాట్ విద్యుత్ తయారీకి అవసరమయ్యే ప్లాంట్? నిర్మాణానికి రూ.25 కోట్ల మేర ఖర్చువుతుందని పవన్ కల్యాణ్ వివరించారు. అలాగే ఒక మెగావాట్ కరెంట్ తయారీకి సగటున 2.5 టన్నుల చెత్తతో పాటు 4.5 టన్నుల స్టీమ్ అవసరం అవుతుందని తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటుతో స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. ఈ క్రమంలోనే విద్యుత్? ఉత్పత్తితో పాటు వివిధ రకాలైన పంచాయతీల్లో చెత్త నిర్వహణకు సంబంధించి క్లస్టర్ల వారీగా అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

# డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం

-మొదటిపేజీ తరువాయి

పర్మినెంట్ ఉద్యోగాలైన ఇద్దరికి మాత్రమే క్వశ్చన్ బ్యాంకుకు యాక్సెస్ ఉండదని, ప్రతి రోజూ పాస్ వర్డ్ మారుతూ ఉంటాయని కోన శశిధర్ స్పష్టం చేశారు. 100కు పైగా ఎస్?ఎస్?సీ, ఆర్ఆర్?బీ, హైకోర్టు పరీక్షలు వంటివి నిర్వహించిన టీసీఎస్ ఐయాన్?కే ఈ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఇది మాన్యువల్ ఎగ్జామ్ కాదు అని, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో మెగా డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. స్కోర్స్ ఇవ్వలేదని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కోన శశిధర్ మండిపడ్డారు.

**పారదర్శకంగానే నియామకాలు**

సర్టిఫికెట్ వెరిఫికేషనులో భాగంగా ముందుగా ఆన్?లైన్?లో అప్?లోడ్ చేయాలని నిబంధన పెట్టామని, వెరిఫికెషన్?కు వచ్చినప్పుడు తెస్తామని రిక్వెస్ట్ చేయడంతో ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. గతానుభవాల దృష్ట్యా వెయిటింగ్ లిస్టు కాకుండా 1:1 పద్ధతిలో పిలిచామని దీన్ని ఆనాడే అందరికీ చెప్పామని విద్యాశాఖ కార్యదర్శి వెల్లడించారు. వెరిఫికేషన్లో ఎవరైనా ఫెయిల్ అయితే ఆ తర్వాత వారిని వెరిఫికేషన్?కు పిలిచామన్నారు. హారిజాంటల్ రిజర్వేషన్లు స్పోర్ట్స్, మహిళ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్?కు ఇవ్వాల్సి ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్లే కోర్టులు డీఎస్సీ-2025 నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయని తేల్చి చెప్పారు. కొంతమందికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశామని తెలిపారు. సంవత్సరం పూర్తైన తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉందని కోన శశిధర్ ఆక్షేపించారు.

**దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్లు అప్లోడ్**

డీఎస్సీ అభ్యర్థుల మార్కులను వెబ్?సైట్లో ప్రచురించామన్నారు. మార్కులు ప్రచురించలేదని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు సమయంలోనే అన్నీ సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలని చెప్పామన్నారు. వేర్వేరుచోట్ల చదవడం వల్ల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ సమయంలో చూపిస్తామని అభ్యర్థించారని తెలిపారు. మరికొందరు అభ్యర్థులు ఈ నిబంధన సడలించాలని కోరడంతో మార్చామని తెలియజేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్?కు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచామన్నారు. స్పోర్ట్స్, డిసేబిలిటీ, మహిళలు, ఎక్స్?సర్వీస్?మెన్లకు హారిజాంటల్ కోటా అమలు చేశామని పేర్కొన్నారు.

**అర్హత ఉన్నవాళ్లెవరినీ పక్కన పెట్టలేదు**

హారిజాంటల్ రిజర్వేషన్ల వల్ల కొందరు మెరిట్ అభ్యర్థులకు పోస్టు రాలేదు. డీఎస్సీలో అక్రమాలు చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని తేల్చిచెప్పారు. అర్హత ఉన్నవాళ్లను ఎవరినీ పక్కన పెట్టలేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు ఇచ్చామన్నారు. మేం చెప్పిన సమాధానాలకు కోర్టులు సంతృప్తి చెందాయన్నారు. కోర్టులు సంతృప్తి చెందడం వల్లే నియామకాలకు ఎలాంటి అడ్డంకులు రాలేదని వివరించారు. డీఎస్సీ నిర్వహణలో ప్రతీది పద్ధతి ప్రకారమే జరిగిందని మరోసారి కోన శశిధర్ గుర్తు చేశారు.

"డీఎస్సీ దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లను అప్లోడ్ చేయాలని చెప్పాం. వేర్వేరుచోట్ల చదవడం వల్ల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ సమయంలో చూపిస్తామని అభ్యర్థించారు. మరికొందరు అభ్యర్థులు ఈ నిబంధన సడలించాలని కోరడంతో మార్చాం. సర్టిఫికెట్ వెరిఫికేషన్?కు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచాం. స్పోర్ట్స్, డిసేబిలిటీ, మహిళలు, ఎక్స్?సర్వీస్?మెన్లకు హారిజాంటల్ కోటా అమలు చేశాం. హారిజాంటల్ రిజర్వేషన్ల వల్ల కొందరు మెరిట్ అభ్యర్థులకు పోస్టు రాలేదు. అర్హత ఉన్నవాళ్లను ఎవరినీ పక్కన పెట్టలేదు. డీఎస్సీ నిర్వహణలో ప్రతీది పద్ధతి ప్రకారమే జరిగింది". - కోన శశిధర్, విద్యా శాఖ కార్యదర్శి

# కోస్తాజిల్లాల్లే వైసీపీ టార్గెట్

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కాపు సామాజిక వర్గం మరోసారి ప్రధాన చర్చగా మారుతోంది. ముఖ్యంగా జనసేన పార్టీ ఏర్పాటైన తర్వాత కాపు వర్గంలో రాజకీయంగా కొత్త మార్పులు కనిపించాయి. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానంతో పాటు తమ సమస్యలను ప్రస్తావించే వేదికగా జనసేనను భావించే వారు ఎక్కువగా కనిపిస్తున్నారు. ఈ కారణంగా గత కొన్నేళ్లుగా కాపు వర్గం పెద్ద ఎత్తున జనసేనకు మద్దతుగా నిలుస్తోందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ పరిస్థితి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజకీయంగా సవాలుగా మారిందనే చర్చ కొనసాగుతోంది. కాపు వర్గం ఒకే దిశలో నిలిస్తే భవిష్యత్ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ వర్గాన్ని రాజకీయంగా తటస్థంగా మార్చేందుకు వైసీపీ వ్యూహాలు సిద్ధం చేస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల వరకు కూటమి రాజకీయాలపై వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ మధ్య విభేదాలు వస్తాయని సోషల్ మీడియా వేదికలతో పాటు బహిరంగ సభల్లో కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం కూటమి కొనసాగుతుందని, వ్యక్తులు మారినా లక్ష్యం మారదని స్పష్టం చేశారు. దీంతో కూటమిలో చీలికలు సృష్టించే ప్రయత్నాలు ఫలించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు కాపు వర్గాన్ని మళ్లీ ఉద్యమాల దిశగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కాపు రిజర్వేషన్లు, సామాజిక హక్కులు, రాజకీయ ప్రాధాన్యత వంటి అంశాలను మళ్లీ ప్రస్తావనలోకి తీసుకురావాలనే ఆలోచన కొంతమంది నేతల్లో ఉందని చెబుతున్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో కాపు ఉద్యమం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చగా నిలిచింది. ఆ సమయంలో రిజర్వేషన్ల కోసం ఆందోళనలు



కూడా జరిగాయి. అయితే తర్వాత పరిస్థితులు మారిపోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు ఉద్యమం నెమ్మదించింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తమ తరఫున పోరాడతారనే నమ్మకం కాపు వర్గంలో ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇదే అంశం ఇప్పుడు వైసీపీకి ఇబ్బందిగా మారిందనే ప్రచారం కూడా జరుగుతోంది. దీంతో కాపు వర్గంలో మళ్లీ భిన్న అభిప్రాయాలు వచ్చేలా చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారనే చర్చ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. క్షేత్రస్థాయిలో కొన్ని వర్గాలతో చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి పెంచేలా ఉద్యమాలను ప్రోత్సహించే వ్యూహం అమలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ ప్రచారాలపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. కానీ కాపు వర్గం రాజకీయంగా ఎటు వైపు నిలుస్తుందన్నది భవిష్యత్ ఎన్నికల్లో కీలక అంశంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కాపు ఓటు బ్యాంక్ చుట్టూనే అనేక వ్యూహాలు తిరుగుతున్నాయనే చర్చ కొనసాగుతోంది.

## 'తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. అలాంటిది వీళ్లు గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు చేసిన వారు రాష్ట్రాన్ని పరిపాలించవచ్చు? కానీ బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు చేయకూడదన్నట్లుగా? వీరి సిద్ధాంతం ఉందని విమర్శించారు. వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని తెలిపారు. సునీత పోరాటం కారణంగానే ఇప్పటికీ వివేకా హత్య కేసు సజీవంగా ఉందని చెప్పారు. నేటి తరానికి కూడా వీళ్లు హత్య రాజకీయాలు తెలుస్తున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అంతకుముందు చంద్రబాబు ప్రాంతీయ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో మైండ్ గేమ్ ఆడే గొడ్డలి పార్టీ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ, వారి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రాంతీయ కోఆర్డినేటర్లు తమ తమ నియోజకవర్గాల పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ కుటిల రాజకీయాలను క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ఎండగట్టాలని చంద్రబాబు స్పష్టంచేశారు.

ఆ వ్యాఖ్యలు సరికాదు : ఏపీతో పాటు ఈసారి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మహానాడు బాగా జరిగిందని నేతలు, చంద్రబాబుకు వివరించారు. మహానాడు కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు హితవు పలికారు.

'తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై అని, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తరువాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడంపై పార్టీ శ్రేణులకు అభినందనలు. మహానాడులో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. 'పునర్విభజన, మహిళ బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. ఈ రెండు బిల్లులు కలిపి వస్తేనే నారీమణులకు న్యాయం జరుగుతుంది. ఈ రెండు బిల్లులు దేశ రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొస్తాయి. తెలుగుదేశం ప్రకటించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడూ అన్ని పార్టీలు కూడా స్వాగతించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అతివలకు మొదటి నుంచి టీడీపీ అండగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా దక్షిణాదికి నష్టం. అందుకనే ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే న్యాయం జరుగుతుంది. దీనివలన ఎవరికి నష్టం ఉండదని' చంద్రబాబు స్పష్టంచేశారు.

**చంద్రబాబును కలిసిన ఆశావాహులు**

త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ క్రమంలో రేస్లో ఉన్న ఆశావాహులు చంద్రబాబును కలిసి తమకు అవకాశం పరిశీలించాలని కోరారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలోనూ, సచివాలయంలోనూ, పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇలా ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ చంద్రబాబు, లోకేశ్?ను కలిసి రాజ్యసభలో తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇలా గత రెండు రోజుల్లో వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్ రావు, రెడప్పగారి శ్రీనివాసరెడ్డి, టీడీ జనార్ధన్, చింతకాయల విజయ్, తిప్పేస్వామి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## రేపు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాల్వలకు నీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఖరీఫ్--2026 పంట సీజన్కు సాగునీటి సరఫరాకు సంబంధించి చర్చలు జరిపి, తగిన నిర్ణయాలు తీసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొని, తమ ఆందోళనలను వ్యక్తం చేస్తూ, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతు కోసం రూ.148 కోట్ల నిధులను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించారు. గోదావరి నదిలో కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు కేటాయించినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ధన్యవాదాలు తెలుపుతూ మరొక తీర్మానం చేశారు. అంతేకాకుండా గోదావరి నదిలో కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ మరో తీర్మానాన్ని ఆమోదించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతులు ముందస్తుగా విత్తన నాటకం పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. 'ఎల్?నినో' ప్రభావం వల్ల వర్షపాతం లోటు ఏర్పడే పక్షంలో, తగినంత నీటి నిల్వలను నిర్ధారించడంపైనే ప్రధానంగా దృష్టి సారించి, దానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

రెండు రోజుల క్రితం ఇక్కడికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఇక్కడి నీటి కాలుష్యాన్ని తగ్గించే విధంగా పంచాయతీ రాజ్ శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తరఫున వంద కోట్లు రూపాయలు ఇస్తామని ప్రకటించినందుకు ధన్యవాదాలు. ప్రతి సంవత్సరం వచ్చే ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. రేపటి నుంచి ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. రైతన్నలందరూ నాట్లు వేసుకుని, పంట పండించుకోవడంతో పాటు సంక్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం.

"జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు ఖరీఫ్ సీజన్కు నీటిని విడుదల చేసి, ముందుగానే నీటిని అందించడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి ఒక నెల ముందుగానే ఈ నీటి విడుదల గురించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయం తీసుకున్నారు. గోదావరి బ్యారేజ్కు సంబంధించిన ఇటువైపు వస్తున్న 84 వేల ఎకరాలు, అలాగే అటువైపు ఏలూరు డివిజన్ కింద వచ్చే 45 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన నీటిని వదలాలని, ఆ తర్వాత ఇతర ఆయకట్టలకు ఫేజ్ మేనేజ్మెంట్ ప్రకారం నీటిని వదలాలని నిర్ణయించడం జరిగింది. మంచినీటి ఎద్దడి లేకుండా ఉన్నట్లయితే, రేపట్నుంచే నీటి విడుదల కార్యక్రమాన్ని చేపట్టాలనే ఆలోచన ఉంది. కరువు కాటకాలతో ఉన్న ప్రాంతాలను సస్యశామలం చేసిన కాటన్ బ్యారేజీ బాగోగులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ బ్యారేజీని రిపేర్ చేయాలి. రైతులకు ఈ బ్యారేజీ ద్వారా పూర్తిగా లాభం చేకూరాలనే ఆలోచనతో రూ. 148 కోట్లు విడుదల చేసినందుకు గోదావరి జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులే కాకుండా అందరం కూడా ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం."- కందుల దుర్గేష్, మంత్రి

## కార్యకర్తలతోనే జగన్ ఫేస్ టూ ఫేస్

**విజయవాడ :** వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎందుకు ఓటమి పాలు అయ్యామో గురించించారు. పార్టీని సొంతం అనుకుని తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా 2019 ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు 2024 నాటికి పూర్తిగా గాలికి వదిలేశారు అన్నది బాగా ప్రచారంలో ఉంది. అందులో నిజం ఉందని వైసీపీ హైకమాండ్ కూడా భావిస్తోంది. అందుకే జగన్ కార్యకర్తలకు వైసీపీ 2.0 ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ఇప్పటిదాకా చెబుతూ వస్తున్నారు. ఇపుడు ఆయన నేరుగా ప్రతీ నియోజకవర్గంలోని కార్యకర్తలతో నేరుగా భేటీ వేస్తారు అని ప్రచారం సాగుతోంది. అది ఎపుడూ ఏమిటి అన్నది తెలియదు కానీ కార్యకర్తలతో అధినేత ముఖా ముఖీ సమావేశం అవుతారు అని అంటున్నారు. వైసీపీ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జిలను నియమించింది. అక్కడ నుంచి మునిసిపాలిటీలు, మండలాలు, గ్రామాలు వార్డులు ఇలా బూత్ లెవెల్ దాకా కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ ఆదేశించింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ అయితే జోరుగా సాగుతోంది అని అంటున్నారు. ఇది పూర్తి కాగానే ప్రతీ కార్యకర్తకు పార్టీ తరఫున ఐడెంటిటీ కార్డు ఇస్తారని అంటున్నారు. ఆ విధంగా కార్యకర్తలు ఈ ఐడెంటిటీ కార్డుల ద్వారా నేరుగా జగన్ తో మమేకం అయ్యేలా పార్టీ నిర్మాణం చేపడుతున్నామని నేతలు చెబుతున్నారు పార్టీలో కమిటీలు పూర్తి చేసిన తరువాత పనిచేసే వారికే పదవులు అన్న విధానాన్ని అమలు చేస్తారని అంటున్నారు. అలాగే వారి యోగ క్షేమాలు అధినాయకత్వం పట్టించుకుంటూ ఎప్పటికప్పుడు నేరుగానే వారితో కనెక్ట్ అయ్యేలా ఒక వ్యవస్థను రూపొందిస్తున్నారు అని అంటున్నారు. ఇక జగన్ జిల్లాల పర్యటనలు ఉంటాయని చెబుతున్నారు. దాంతో జిల్లాల పర్యటనలో కార్యకర్తలతో ఆయన భేటీలు అవుతారని చెబుతున్నారు.

# జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ జాతీయ కమిషన్ గడువు పెంచాలి

**దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా పరిశీలన కోసం కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటించాలి!**

**కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాలు డిమాండ్**




**మే 30 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిది)** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పరిశీలనకై కేంద్ర ప్రభుత్వం నియమించిన మాజీ సిజెఐ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ జాతీయ కమిషన్ గడువు జూన్ 10 న ముగియనుండటంతో కమిషన్ గడువు పెంచాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డా.బి. ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వారు శనివారం సంయుక్తంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ, సిక్కు,బౌద్ధ మతాలలోకి కాకుండా క్రైస్తవ,ముస్లిం మతాలలోకి వెళ్లిన దళితులకు రిజర్వేషన్లు విస్తరింప చేసే విషయంపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2022 అక్టోబర్ 6న మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో జాతీయ కమిషన్ ను నియమించిందన్నారు. నియమించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా కమిషన్ దక్షిణాది రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించలేదన్నారు. కావున కె.జి.బాలకృష్ణన్ కమిషన్ తెలుగు రాష్ట్రాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న, అనుభవిస్తున్న కుల వివక్ష, అణచివేత, అంటరానితనం, ఆకలి, అవమానాలు, హత్యలు,అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్నారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికను తీసుకొని మతంతో సంబంధం లేకుండా దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. దళితులకు మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రెసిడెన్షియల్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా తరపున కె.వి.పి.ఎస్, ఎమ్మార్పీఎస్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి), డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి, దళిత రచయితల సంఘం (దరసం), బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడుల ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లి జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ కమీషన్ కలిసి నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దళితుల రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ బేడ, బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎర్రకోట సంకుల మహా లింగప్ప, దళిత జాగృతి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రాజకీయాలు అవసరమా అనే వైసీపీ గొడ్డలి పార్టీ వాళ్లకి బుద్ధి చెప్పే రోజులు వచ్చాయి




**నంద్యాల:మే=30 ప్రజాజ్యోతి** భవిష్యత్ తరాలకు గుర్తుండేలా మహిళలకు నారా లోకేష్ 33శాతం రిజర్వేషన్ ప్రకటన. తెలుగుదేశం పార్టీ మహానాడు ఇటీవల గొప్ప కనులపండువగా జరుపుకున్నామని, చరిత్రలోనే భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా, ఎన్ టీ ఆర్ స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ 2026 మహానాడు వేదిక ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించడం గొప్పదని, ఇది మరువలేని సంఘటనగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఉచిత నేత్ర మెగా వైద్య శిబిరంను ప్రారంభించి మీడియా సమావేశంలో అన్నారు. ఎప్పుడు మహానాడు జరిగిన 5 లక్షల మంది కార్యకర్తలు పాల్గొనేవారని, ఈ మహానాడును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో డిజిటల్, హైబ్రిడ్ పద్ధతిలో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి నిర్వహించగా 17 లక్షల మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నమోదు చేసుకొని హాజరై ప్రపంచ రికార్డ్ సృష్టించారని. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా మంత్రి నారా లోకేష్ మహిళలకు ఈ మహానాడు వేదిక ద్వారా 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని ప్రకటించడం మహిళా లోకం తరతరాలుగా గుర్తుండే సంఘటన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కొందరు వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు మహిళలకు రాజకీయాలు ఎందుకు అంటున్నారని, వారికీ బుద్ధి వచ్చేలా, మహిళలు కేవలం ఓట్ల కోసం కాకుండా, నాయకత్వంగా రానించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటించారన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్ టీ ఆర్ మహిళల కోసం టీడీపీని స్థాపించానన్నారని, మొట్టమొదట తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ నెలకొల్పి ఎన్ టీ ఆర్ మహిళల ఉన్నత చదువులకు బాట వేశారని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మహిళల ఆర్థిక పురోగతికి పొదుపు ఉద్యమం చేపట్టి రాష్ట్రంలో 12 లక్షల డ్వాక్రా సంఘాలు, కోటి మందికి పైగా సభ్యులతో, డ్వాక్రా రుణాలు, వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పిస్తూ మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి దేశంలోనే డ్వాక్రా సంఘాల్లో ఆదర్శ రాష్ట్రంగా సీఎం చంద్రబాబు నిలిపారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళా చదువు కుటుంబ ఆర్థికాభివృద్ధికి ధోహధ పడితే, మహిళలకు రాజకీయ నాయకత్వం అప్పగిస్తే మహిళా శక్తి చూపి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని మంత్రి నారా లోకేష్ ఉద్దేశ్యమని, మహిళల గౌరవాన్ని పెంపోందించేలా ఈ టీడీపీ మహానాడు నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాత ఎన్ టీ ఆర్, తండ్రి చంద్రబాబు ఆదర్శ బాటలో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటన చేసి మహిళా పక్షపతిగా నిలిచారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని బాధితురాలు కుటుంబానికి అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** సియం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించిన ఎమ్మెల్యే ఎంజిఆర్ కీర్తి సరస్వతి గారి వైద్య ఖర్చుల నిమ్మితం 3,00,000/- రూపాయిలు సీఎంఆర్ఎఫ్ లాక్ పత్రాలను అందించిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలి ,కుటుంబ సభ్యులు. పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో రౌతులక్ష్మీపురం గ్రామ పంచాయతీకి చెందిన కీర్తి సరస్వతి గారు క్యాన్సర్ సమస్యతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్ధిక స్థోమత లేకపోవడంతో పాతపట్నం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగ ముఖ్యమంత్రి సహాయానిదికి సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేపించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 3,00,000/- లక్షలు రూపాయిలు పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# కీర్తిశేషులు మాలతి హరికృష్ణ ఆకస్మిక మృతి




**మెలియాపుట్టి (ప్రతినిధ) ప్రజాజ్యోతి మే 30** శ్రీకాకుళం జిల్లా, మెలియాపుట్టి మండలం గోప్పిలి గ్రామంలో జన్మించి విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో వీంఎ స్త్రవశీస్త్రత్తీఖుజూష్త్రఅఎ వరకు చదివి అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి అనేకమంది విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సహించి తన వంతుగా అనేకమంది విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి వారికి మార్గదర్శకులుగా నిలిచి యున్నారు. ప్రొఫెసర్ గా పదవీ విరమణ పొందిన తరువాత పెద్ద పద్మాపురం గ్రామానికి తన సతీమణి శ్రీమతి మాలతి జయలక్ష్మి గారిని తెలుగుదేశం పార్టీసర్పంచిగా పోటీ చేయించి గెలిపించడం జరిగినది. ఉన్నత విద్యా వేత్తగా, ఒక పెద్ద కుటుంబానికి చెందిన హరికృష్ణ నిత్యము గ్రామ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజల కష్టసుఖాల్లో కూడా నిత్యము పాల్పంచుకుంటూ ప్రజలందరి పట్ల మంచి వ్యక్తిగా మన్నలను పొందియున్నారు. గత కొద్ది రోజులుగా విశాఖపట్నంలో అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు (30.5.2026) వేకువజావున తమ తుది శ్వాసను విడిచి పెట్టడం జరిగినది. ఆయన ఆకస్మిక మృతి చెందడం పట్ల గొప్పిలి, పెద్ద పద్మాపురం గ్రామ ప్రజానీకంతో పాటుగా మెలియాపుట్టి మండల ప్రజానీకం, పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు యావన్మంది తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరిచినారు. కీర్తిశేషులు మాలతి హరికృష్ణ గారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ. రేపు అనగా( 31. 5 .2026) ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు రిటైర్డ్ ప్రొఫెసర్ మాలతి. హరికృష్ణ గారి మృత దేహానికి అంతిమయాత్ర పెద్ద పద్మపురం గ్రామములో నిర్వహించబడును.... భార్య:- మాలతి జయలక్ష్మి,తాజా మాజీ సర్పంచ్ , పెద్ద పద్మాపురం, కుమారుడు:- మాలతి శ్రీధర్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు.

# అమ్మలా ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు



**అన్న క్యాంటీన్ను పరిశీలించిన హరిప్రసాద్ యాదవ్**

**గుంతకల్లు మే 30 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని అన్న క్యాంటీన్ ను గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరిప్రసాద్ యాదవ్లి పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న భోజన వసతులను, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా రాష్ట్ర ప్రభుత్వం అన్న కాంటీన్లు ద్వారా ఎంతోమంది ఆకలి తీర్చేందుకు ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కొరకు వచ్చేవారికి గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వ్యక్తిగత పనులు కొరకు వచ్చే వారికి ప్రభుత్వ కార్యాలయా ల్లో పనుల కోసం వచ్చే వారికి చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కేవలం 5 రూపాయలకే మూడు పూటలా రుచి శు చి నాణ్యమైన పోషకలతో నిండిన ఆహారాన్ని అందించ డం ప్రశంసనీయమని. పేర్కొన్నారు పేదలకు మరింత మెరుగైన సేవలందించేలా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహార నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడద న్నారు క్యాంటీన్ పరిసరాల ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు.

# దత్తతతో ఇద్దరు చిన్నారుల జీవితాల్లో కొత్త వెలుగులు



**ఆప్యాయతల ఒడిలోకి చేరిన ఇద్దరు చిన్నారులు**

**బాపట్ల మే 30 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** అనాథత్వం నుంచి ఆప్యాయతతో కూడిన కుటుంబ జీవితంలోకి ఇద్దరు చిన్నారులు అడుగుపెట్టిన హృద్యమైన ఘటన బాపట్ల జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఒక పాప, ఒక బాబును చెన్నైకు చెందిన దంపతులకు చట్టబద్ధంగా దత్తత ఇచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ సమక్షంలో కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (కారా) నిబంధనలకు అనుగుణంగా దత్తత ప్రక్రియ పూర్తి చేశారు. చిన్నారులను దత్తత తల్లిదండ్రులకు అప్పగిస్తూ వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోని చిన్నారులకు దత్తత ద్వారా కుటుంబ బంధాలను అందించడం గొప్ప సామాజిక బాధ్యత అని అన్నారు. సంతానం లేని దంపతులు మిషన్ వాత్సల్య పోర్టల్‌లో నమోదు చేసుకొని చట్టబద్ధ దత్తత ద్వారా చిన్నారులకు తల్లిదండ్రులుగా మారవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి. పురుషోత్తమరావు, బాలల సంరక్షణ అధికారి జి. కృష్ణ, శిశు గృహ మేనేజర్ రోజిలిన్, దత్తత తల్లిదండ్రులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారులకు కొత్త కుటుంబం లభించిన సందర్భంగా కార్యక్రమంలో ఆనందకర వాతావరణం నెలకొంది.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోఅగ్ని ప్రమాదం





**బనగానపల్లె :మే=30 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం ఇల్లూరి కొత్తపేట లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం. నాగ సురేంద్ర అనే వ్యక్తి బార్బర్ షాపు లోశనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం గా చెలరేగిన మంటలు. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమైన బార్బర్ షాప్ సుమారు లక్ష కు పైగా విలువైన ఆస్తి నష్టం. అగ్ని మాపక దళ సిబ్బందికి సమాచారం ఇచ్చిన స్థానికులు అప్పటికే పూర్తిగా దగ్ధం ఐన బార్బర్ షాపు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న బాధితుడు నాగ సురేంద్ర

## బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన సదస్సు




**కోవెలకుంట్ల:మే=30 ప్రజాజ్యోతి** కోవెల కుంట్ల పట్టణం విఆర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈకార్యక్రమంలోజిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ,వైఎస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి ,బూత్ కమిటీ కన్వీనర్లు,మండల కన్వీనర్లు, నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన ఎస్సైలు , పోలీసు కానిస్టేబుల్ ను సన్మానించిన

**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**




**నంద్యాల:మే=30 ప్రజాజ్యోతి** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్బంగా శనివారం పదవి వీరమణ పొందిన

1) కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై - ఎమ్ . సి . రంగయ్య .

2) ఆదోని ట్రాఫిక్ పియస్ ఎస్సై - ఆర్ హెచ్ చంద్రశేఖర్ .

3) వెల్దుర్తి పియస్ కానిస్టేబుల్ - టి. నాగభూషణం లను

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వారి సేవలను అభినందిస్తూ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను, బహుమతులను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవి వీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు , పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

## సిసీ రోడ్డు వేసి పుణ్యం కట్టుకోడ్డి మహాప్రబో అట్టుంనా ప్రజలు




**నంద్యాల (మహానంది) ప్రజాజ్యోతి :మే=30**మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో కాస్త ఈ రోడ్డు కూడా వేసి పుణ్యం కట్టుకోండి మహాప్రభో కాస్త మా వీధి రోడ్డు కూడా వేసి పుణ్యం కట్టుకోండి మహాప్రభో అంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు. శనివారం మహానంది మండలంలో తెల్లవారుజామున కురిసిన వర్షానికి మండల కేంద్రమైన తిమ్మాపురం గ్రామంలో పెద్దమ్మ అరుగు వీధి రోడ్డు జలమయమైంది. చినుకు చిటుక్కుమంటే చాలు రోడ్డంతా వర్షపు నీరు నిలిచిపోయి కాలనీవాసులు తిరగడానికి కూడా లేని పరిస్థితి, గ్రామంలో అన్ని సిసి రోడ్లు అయితే వేశారు కానీ మా కాలనీ రోడ్డు తరుగు అవడంతో వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేసి పుణ్యం కట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఏపీ జూనియర్ కళాశాలలకు వేసవి సెలవులు పొడిగింపులి



**నంద్యాల:మే=30 ప్రజాజ్యోతి** ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 1 నుంచి ప్రారంభం కావాల్సిన కళాశాలలు ఇప్పుడు జూన్ 6 నుంచి పునఃప్రారంభంలి కానున్నాయి. ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జూన్ 6 నుంచి తరగతులు ప్రారంభం సప్లిమెంటరీ పరీక్షల కారణంగా సెలవుల పొడిగింపు అకడమిక్ క్యాలెండర్‌లో ఇతర మార్పులు లేవు విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ప్రజాసేవలో అగ్రగామి

**--స్థానిక సమస్యపై తక్షణమే స్పందించి, వాటర్ ట్యాంకర్ ద్వారా**

**దాహార్తిని తీర్చిన గొల్లప్రోలు టీడీపీ టౌన్ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు**

**.--ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలి: ఇబీసీ కాలనీ ప్రజల**

**హృదయపూర్వక కృతజ్ఞతలు**




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, సమస్య చిన్నదైనా, పెద్దదైనా తక్షణమే స్పందించే అరుదైన ప్రజా నాయకుడు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) టౌన్ ప్రెసిడెంట్ గుండ్ర సుబ్బన్న అని ఈబీసీ కాలనీ వాసులు ఘనంగా కొనియాడారు. స్థానిక 20వ వార్డులోని ఈబీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. ఈ విషయం తెలుసుకున్న గుండ్ర సుబ్బన్న, ఏమాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధప్రాతిపదికన స్పందించారు. కాలనీ ప్రజల తాగునీటి ఇబ్బందులను శాశ్వతంగా దూరం చేసే దిశగా అడుగులు వేస్తూనే, తక్షణ ఉపశమనంగా తన సొంత చొరవతో కాలనీకి వాటర్ ట్యాంకర్‌ను పంపించారు. దీంతో రోజుల తరబడి నీటి కోసం అల్లాడుతున్న కాలనీ వాసుల దాహార్తి తీరింది. సమస్య విన్న వెంటనే స్పందించి, ఆచరణలో పరిష్కారం చూపడం యొక్క నిఖార్సైన ప్రజాసేవా దృక్పథానికి, ఆయనకున్న సేవా నిరతికి నిదర్శనమని స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా ఈబీసీ కాలనీ ప్రజల తరఫున గుండ్రా సుబ్బన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. "ప్రజల కష్టాలు తెలిసిన ఇలాంటి నాయకుడు ఉండటం మా అదృష్టం. భవిష్యత్తులో కూడా ఆయన ఇదే సేవాభావంతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి" అని కాలనీ ప్రజలు ఆకాంక్షించారు.

## జూన్ 1 వ తేది నుంచి వారి సిలిండర్ కనెక్షన్లు కట్




**నంద్యాల:మే=30 ప్రజాజ్యోతి** దేశంలో ఎల్ పి జి కొరత రాకుండా కేంద్రం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఒక ఇంటికి ఒకే కనెక్షన్ రూల్ తీసుకొచ్చింది. పిఎన్ జిసప్లై ఉన్నవాళ్లు ఎల్ పి జి కనెక్షన్ను వదులుకోవాలని ఇప్పటికే కోరింది. అయితే జూన్ 1 నుంచి అలాంటి వారికి ఆటోమేటిక్ గా ఎల్ పి జి కనెక్షన్ కట్ కానుంది. వీరు సిలిండర్ రీఫిల్లింగ్ కోసం బుక్ చేసుకోలేరు. ఈమేరకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలు తమ డిజిటల్ డేటాబేస్ను అనుసంధానించాయి

## పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన ఆర్డీవో



**బాపట్ల మే 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాల మేరకు బాపట్ల ఆర్డీవో గ్లోరియ శనివారం బాపట్లలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, పరీక్షల నిర్వహణ విధానం, హాజరు వివరాలను పరిశీలించారు. మొత్తం 73 మంది విద్యార్థులకు గాను 63 మంది హాజరుకాగా, గైర్హాజరైన 10 మంది విద్యార్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్న తీరుపై ఆర్డీవో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, పరీక్షల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# దాహార్తితో ఈబీసీ కాలనీ విలవిల




**ఖాళీ బిందెలతో మహిళలు నిరసన**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**

గొల్లప్రోలు ఈబీసీ కాలనీ (20వ వార్డు):నడివేసవి ఎండల తీవ్రతకు తోడు, తాగడానికి చుక్క నీరు లేక ఈబీసీ కాలనీ 20వ వార్డు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. గత ఏడు రోజులుగా కాలనీలోని చివరి వీధులకు అసలు కుళాయి నీరే సరఫరా కాకపోవడంతో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. దాహంతో అలమటిస్తున్న మహిళలు ఆగ్రహంతో, చేతుల్లో ఖాళీ బిందెలతో వీధుల్లోకి వచ్చి నిరసనకు దిగడం స్థానికంగా కలకలం రేపింది.

**అర్ధరాత్రి 'నీటి' యుద్ధం నిద్రలేని రాత్రులు**

ఈ కాలనీలో మాత్రం పరిస్థితి ఘోరంగా ఉంది. రోజువారీగా అర్ధరాత్రి 3 నుండి 4 గంటల మధ్య, ప్రజలంతా గాఢ నిద్రలో ఉండే సమయంలో ఇక్కడ నీరు వస్తుంది. ఆ కాస్త నీటి కోసమే ప్రజలు రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా కాపలా కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే, గత వారం రోజులుగా ఆ అర్ధరాత్రి సరఫరా కూడా పూర్తిగా నిలిచిపోవడంతో కాలనీ ఒక్కసారిగా నీటి ఎద్దడి కోరల్లో చిక్కుకుంది.

**అనారోగ్యాల బారిన పడుతున్న వృద్ధులు, చిన్నపిల్లలు**

నీటి చుక్క కోసం పడుతున్న అవస్థలు కాలనీవాసుల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. రాత్రంతా నిద్రలేకపోవడం వల్ల మహిళలు తీవ్ర అలసటకు, నిద్రలేమి సమస్యలకు గురవుతున్నారు. ఇటు తాగడానికి, అటు నిత్యావసరాలకు నీరు లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందక పోవడం వల్ల రానున్న రోజుల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల గుండె కరగదా**

మా దాహం కేకలు అధికారులకు వినపడటం లేదా? వారం రోజులుగా చుక్క నీరు లేక చస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?" అంటూ మహిళలు కన్నీటిపర్యంతమయ్యారు. తక్షణమే స్పందించి కాలనీలోని అన్ని వీధులకు క్రమబద్ధంగా నీటిని సరఫరా చేయాలని, లేనిపక్షంలో ఈ నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పాలకొల్లులో ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో

**పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి**

**పశ్చిమగోదావరి జిల్లా మే 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై కీలక సూచనలు చేశారు.బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని,ప్రతి బిఎల్ఏ సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు.అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి ఓటరు వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరు ఉమా బాల,జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ యనమల నాగార్జున యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు తదితర నాయకులు,ప్రజాప్రతినిధులు,బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# పిఠాపురం పోలీస్ స్టేషన్‌లో జనసేన ఫిర్యాదు

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత పోస్టులపై ఆగ్రహం**

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్‌ను సోషల్ మీడియా వేదికగా అవమానపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. శనివారం పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో పట్టణ ఎస్.ఐ మణికుమార్ జనసేన శ్రేణులు కలిసి ఒక ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

**రాజకీయ విద్వేషాలు రేకెత్తించేలా ప్రచారం:**

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ (ట్విట్టర్ )" లో "నవీన్ వైస్సాజ వైజాగ్ (వైస్సాజ 2024)" అనే ఖాతా ద్వారా పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కూడిన వీడియోను ప్రచారం చేస్తున్నారని జనసేన నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు పోస్టులో "జనసేన సైనక్స్ డోన్ 'ట్ మిస్ థిస్ వీడియో !" అంటూ, "చెప్పులు చూపించిన పవన్ కళ్యాణ్ కి చెప్పు దెబ్బలు కొట్టారు" అనే అవమానకరమైన వ్యాఖ్యలను జత చేశారని వారు మండిపడ్డారు. అంతేకాకుండా, పవన్ కళ్యాణ్ పోస్టర్‌ను చెప్పులతో కొడుతూ విద్వేషాన్ని రగిల్చేలా ఆ వీడియోను రూపొందించారని ఎస్.ఐ దృష్టికి తీసుకెళ్లారు. మనోభావాలు దెబ్బతిన్నాయి - కఠిన చర్యలు తీసుకోవాలి :ఈ తరహా దుష్ప్రచారాలు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు లక్షలాది మంది అభిమానుల మనోభావాలను



తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో రాజకీయ విద్వేషాలను, శాంతిభద్రతల సమస్యలను రేకెత్తించేలా వ్యవహరించిన సదరు అకౌంట్ నిర్వాహకుడిపై తక్షణమే ఐటీ చట్టం కింద, ఇతర క్రిమినల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదురి కిషోర్ , పిఠాపురం పట్టణ వైస్ ఇంచార్జ్ బాలేపల్లి అనిల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్ , కంచర్ల భవాని శంకర్ , మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బాలేపల్లి రాంబాబు , కొండేపూడి శివ , చెక్కపల్లి వినయ్ , మొగిలి రాజా మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దర్శకరత్న దాసరి వర్ధంతి సందర్భంగా పాలకొల్లులో ఘన నివాళులు






**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే 30.** బహు ముఖ ప్రజ్ఞాశాలి పాలకొల్లు కళామతల్లి ముద్దుబిడ్డ ,నటుడు,నాటక సినీ,పాటల, మాటల రచయిత, దర్శకరత్న దాసరి నారాయణరావు 9 వ వర్ధంతి సందర్భం గా దాసరి స్వస్థలమైన పాలకొల్లులో కెనాల్ రోడ్డులో ఉన్న డాక్టర్ దాసరి కాంస్య విగ్రహం వద్ద శనివారం స్థానిక ప్రముఖులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. దాసరి కాంశ్య విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నిర్వాహకులు వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకట రత్నం, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి లు మాట్లాడారు. దాసరి తన సినిమాలతో సమాజంలోని రుగ్మతలను ఎండగట్టి గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా పాలకొల్లు ఘన కీర్తిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. దాసరి కాంశ్య విగ్రహ పరిరక్షణ కమిటీ కన్వీనర్ యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ ఈ దాసరి కాంశ్య విగ్రహం ఏర్పాటుకు ఆనాటి స్థానిక శాసన సభ్యులు , నేటి జలవనరుల శాఖ మంత్రి వర్యులు అయిన నిమ్మల రామానాయుడు గౌరవ అధ్యక్షులుగావిగ్రహ నిర్మాణ కమిటి 2019 జనవరి 26 న ఏర్పాటయిందన్నారు. గత 8 సంవత్సరాలు గా దాసరి జయంతి, వర్ధంతి వేడుకలను జరుపుతున్నామని ఆ సందర్భాలలో దాసరి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పిస్తున్నామని అని ఆయన తెలిపారు. దాసరి నారాయణ రావు వివిధ రంగాలలో ఎంతో స్థిత ప్రజ్ఞ తో ఎవరికీ అందనంత కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకొన్న విశ్వ విజేత మన దాసరి . మన ఊరి వాడిగా మనకు చెప్పలేనంత సంతోషాన్ని ఇచ్చి మార్గదర్శకులు గా నిలిచారన్నారు. అంతటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని కొందరు వారి ప్రచారం కొరకు నిలువెత్తు ప్లెక్సీలు వేయించి ప్రజలకు కనిపించ కుండా అడ్డుగా పెట్టి నెలల తరబడి అలాగే ఉంచడం, విగ్రహం వెనుక కొందరు అసాంఘీక కార్యక్రమాలు చేస్తున్నారని కొందరు మరుగుదొడ్లుగా నిరంతరం వాడుతున్నారని వీటిని తక్షణం నిరోదించాలన్నారు. అలాగే చెట్లు వేళ్ళు ద్వారా రక్షణ గా వున్న ప్రహరీ గోడలు కూలిపోవుటకు సిద్ధంగా ఉన్నాయని ఆ గోడలు పరిరక్షించుకోనటం మన ముందున్న సమస్య అని అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వెంటనే గోడలను తిరిగి పునర్మించుకొనుట కు ఆమోదం తెలిపారు. డాక్టర్ దాసరి వర్ధంతి వేడుకలు విచ్చేసిన,ప్రజా ప్రతినిదులకు, దాసరి అభిమానులకు,పురప్రముఖులకు అయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి దాసరి కుటుంబ సభ్యులు దాసరి మహేష్, దాసరి బాలాజీ,గంటా శ్రీనివాస్ చుండూరి రంగయ్యనాయుడు మండేల ఫణినాథ్, ఇనుకొండ శేషాద్రి, గుండుమోగుల వీరాస్వామి, జక్కంపూడి మదన్,కొమ్ముమురళి, ఎస్ వి రంగారావు,చవాకుల నరేష్ బాబు,పశ్యావుల రవికుమార్, గుడాల హరిబాబు, రాయి సూరిబాబు, చినిమిల్లిశ్రీనివాస్, విరాకుల వెంకటరమణచిప్పాడ వామన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల అనుచిత వాక్యాలు చేస్తున్న డాక్టర్ సాల్మాన్ జావేద్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

**గుంతకల్లు మే 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ సాల్మన్ జావేద్ రోగుల పట్ల అనుచిత వాక్యాలు చేస్తున్నారని ఆయనపై ఉన్నంత అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని శనివారం ప్రభుత్వాసుపత్రి వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, సీనియర్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శి, వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ సాల్మన్ జావేద్ ప్రతినిత్యం వందలాది మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు అందించుకుంటారు ఆసుపత్రి లో చాలామంది డాక్టర్లు ఉన్నా ఇంతవరకు ఏ డాక్టర్లు కూడా రోగుల పట్ల అసభ్యం గా మాట్లాడటం జరగలేదు కేవలం డాక్టర్ సల్మాన్ జావిద్



రోగులను అనేకసార్లు దుర్భాషలాడటం, అనుచిత వ్యాఖ్యలు చేయడం జరుగుతుంది.. ఈ విషయంపై ఆసుపత్రి సూపరెంట్ కి గతంలో కూడా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసాము అయినా కూడా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈరోజు వరకు ఆయన దగ్గరకు వచ్చిన రోగులను ఒక చీడపురుగులా గా చూస్తూ కనీసం స్టేటస్కోప్ పెట్టి కూడా పరీక్ష చేయరు మరి డాక్టర్ అన్న తర్వాత ప్రతి రోగికి చెయ్యి పట్టుకుని పరీక్షలు చేయాలి అలాగే స్టేటస్కో పెట్టి పరీక్ష చేయాలి తర్వాత రోగులు ఏ జబ్బుతో బాధపడుతున్నారు వారికి తెలియజేసి దానికి సంబంధిం చిన మందులు రాసి ఇవ్వాలి ఇటువంటివి ఏమి చేయకుం డా గర్వంగా రోగులను దుర్భాషలాడుతున్నారు ఇంత పెద్ద డాక్టర్ చదువు చదివి రోగులను అవమానక రంగా మాట్లాడడం సరైనది కాదన్నారు ఇప్పటికైనా ఆసుపత్రి పై అధికారులు ఈ డాక్టర్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శులకు సభ్యులు సురేంద్రబాబు పట్టణ కమిటీ సభ్యులు రామునాయక్, సూరి, రామయ్య, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మహానాడు (మినీ మహానాడు)విజయవంతం

**సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు**

**క్లస్టర్ 2 ఇంచార్జ్ వీరేంద్ర**




**హోళగుంద, మే 30, ప్రజా జ్యోతి న్యూస్** హోళగుంద మండల పరిధిలోని క్లస్టర్-2 పరిధిలో నిర్వహించిన డిజిటల్ మహానాడు (మినీ మహానాడు) కార్యక్రమం అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా, ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమ విజయవంతానికి ఆర్థికంగా, మేధో పరంగా సహకరించిన ప్రతీ ఒక్కరికీ క్లస్టర్ 2 ఇంచార్జ్ వీరేంద్ర హృద యపూర్వక కృతజ్ఞతలు. ఆర్థిక సహాయం అందించిన నాయకులకు ధన్యవాదాలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మహానాడు నిర్వహణకు తమ వంతు విరాళాలు అందించి అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు మరియు ముఖ్య నేతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్,ఎల్.ఎల్.సి డి.సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు. సి. హెచ్. శేషగిరి,మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్, టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున,మండల కార్యదర్శి రైస్ మిల్ మురళి, టిడిపి సీనియర్ నాయకులు బి.జె.పంపాపతి,బాగోడి రాము,42వ బూత్ ఇంచార్జ్ మల్లి,తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్,కో-కన్వీనర్ జాకీర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయాన్ని సొంతం చేసుకోవడానికి అహర్నిశలు శ్రమించి, ప్రత్యేక కృషి చేసిన కో-క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, కో-యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు మరియు కో-కన్వీనర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేసిన టీడీపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులకు, మరియు నారా చంద్రబాబు నాయుడు గారి, లోకేష్ గారి అభిమానులకులి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీపీజీసెట్ లో మెరిసిన చెన్నూరు ఆణిముత్యం.



**చెన్నూరు, మే 30 :** చెన్నూరు మండలంలోని చెన్నూరు టౌనుకు చెందిన పాపాభాయి గారి షేక్ చాన్ బాషా ఆర్ఎంపీ డాక్టర్ కూతురు పాపభాయి గారి షేక్ రీహానా పర్వీన్ మే 11వ తేదీ జరిగిన ఏపీ పీజీ సెట్ లో 100కు 99 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. రాత్రింబవళ్లు కష్టపడి ఏకాగ్రతతో చదివినందుకు, దేవుడు కృషికి తగిన ఫలితం ఇచ్చాడని, భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని తన లక్ష్యాలను వెంటనే సులువుగా ఇలాగే చేరుకోవాలని తల్లిదండ్రులు మరియు ఊరి పెద్దలు మనస్పూర్తిగా ఆశీర్వదించారు.

# మంత్రి గారి క్యాంప్ కార్యాలయ ముఖ్య సమాచారం....




**బనగానపల్లె :మే=30 ప్రజాజ్యోతి** రేపు అనగా 31-05-2026 ఆదివారం నాడు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు ఉదయం 9:00 గంటల నుండి బనగానపల్లె పట్టణంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో అందు బాటులో ఉంటారు.

# శ్రీకాంత్ రెడ్డి అద్వర్యంలో జాబ్ మేళ



**కోవెలకుంట్ల:మే=30ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ది సంస్థ ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో ప్రగతి పబ్లిక్ స్కూల్ ఆవరణము నందు శనివారం నాడు జాబ్ మేళ నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా సోమ శివారెడ్డి జిల్లా ఎంప్లాయిమెంట్ స్కిల్ అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్ రెడ్డి , ఎస్ అబ్దుల్ గఫార్ ఖాన్ స్కూల్ కరెస్పాండెన్స్ మరియు ఎస్.కె.హఫీజ్ స్కూల్ డైరెక్టర్ పాల్గొని అభ్యర్థులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది .ఈ జాబ్ మేళాకు 139 మంది అభ్యర్థులు హాజరు కాగా 68 మంది ఉద్యోగ అర్హత సాధించారు. ఈ జాబ్ మేళా లో11ప్రైవేటు కంపెనీలు నార్డెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండక్టే ప్రైవేట్ లిమిటెడ్, యస్.కె.సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్,డా. రెడ్డీస్ ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ బ్యాంక్ , ఐసీసీ బ్యాంక్ చోళ మండలము గోల్డ్ లోన్స్,యూనికో సాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా ఎలెక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ మరియు యాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చెందిన ప్రతినిధులు . ఈ జాబ్ మేళాలో పాల్గొనడం జరిగినది.,

# కట్ “ఆఫ్”డేట్ తో సంబంధం లేకుండా!..

**పునరావాస కాలనీలకు వెళ్లే సమయానికి!..**

**ఆర్”అండ్”ఆర్ వర్తింప చేయాలి!..**

**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం,మే30(ప్రజాజ్యోతి ప్రతినిధి)** 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు కట్ ఆఫ్ డేట్ తో సంబంధం లేకుండా పునరావాస కాలనీ లకు వెళ్లే సమయానికి ఆర్”అండ్” ఆర్ ప్యాకేజీ వర్తింప జేయాలని, నిర్వాసి తులు కోరుకున్న చోట అన్ని వసతుల తోకూడిన పునరా వాసం కల్పిం చాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,కలిసి మండలం లో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్కరిం చాలని కోరామని.జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, తెలిపారు.శనివారం ఈవిషయంపై ఆయన మాట్లాడుతూ, పాపికొండల పర్యాటక ప్రదేశాలు మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించామని వెల్లడించారు. శబరి,గోదావరి,సంఘమంలోని కూనవరం,వరరామచంద్రాపురం, అభివృద్ధిచేస్తే, టూరిస్టులను ఆకట్టుకునే విధంగా ఉంటుందని, తెలిపామని వివరించారు. కూనవరం, శివాయ దర్శనం మినీబోట్లు ఏర్పాటుచేసి వీక్షకులను ఆకర్షించాలని, కోరామని వివరించారు.అలాగే కూనవరం, శబరి,గోదావరి,సంఘం నుండి శ్రీరామగిరి,దేవస్థానం అభివృద్ధికి చక్కనిప్లానింగ్ తో ముందుకు వెళ్తే భవిష్యత్ లో భారీగా టూరిస్టులు పెరిగే అవకాశాలు ఉన్నాయని,ఆదిశగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశామని వివరించారు.టూరిజం మంత్రి కందుల దుర్గేష్, ఈప్రాంతాన్ని సందర్శించాలని ఇక్కడ పరిస్థితులు చూసి వీలైనన్ని నిధులు సమకూరిస్తే ఉపాధి అవకాశాలుపెరిగి,టూరిజం అద్భుతంగా అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి ఈవిషయంపై ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,దృష్టికి తీసుకు వెళ్తే జనసేనపార్టీ ఆశించినఫలితాలు వస్తాయని చెప్పారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో “టూరిజం”ప్రాంతాల్లో పాపికొండలు పర్యాటక ప్రాంతంలో పుష్కరాల నిధులు ఏర్పాటుచేసి టూరిజాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ఈ ప్రాంత ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. అన్నీ అవకాశాలు వచ్చినప్పటికీ నిధులలేమితో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.దృష్టి సారిస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు వందలాది కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుందని చెప్పారు.

# ఎర్రకోట రాజీవ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**– రాజేష్ శెట్టి**



**నందవరం మే 30 (ప్రజాజ్యోతి):** ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, యువనేత ఎర్రకో ట రాజీవ్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఇదే మా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపిన నందవరం మండలం నాగలదిన్నె గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాజేష్ శెట్ట. ఈసందర్భంగా రాజేష్ శెట్టి మాట్లాడుతూ మనసున్న మహారాజు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి మాట ఇచ్చిన మడమ తప్పని నాయకులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ ఈరన్న సెట్టి యువ నాయకుడు,ప్రతాప్ ఉరుకుందయ్య సెట్టి,తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు గ్రాండ్ సక్సెస్ నాగలదిన్నె గ్రామ నాయకులకు ఘన సత్కారం

**మండల కన్వీనర్ కసిం వలి**



**నందవరం మే 30 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నాగులదిన్నె గ్రామంలో ఇటీవల మహానాడు కార్యక్రమం విజయవంత కావడంతో హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు, క్లస్టర్ -1 పరిధిలో నాగలదిన్నె గ్రామంలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు నాగలదిన్నె గ్రామం టీడీపీ నాయకులకు మండల టీడీపీ అధ్యక్షుడు కాసీంవలి, క్లస్టర్ ఇంచార్జ్ కురువ వీరేష్,కో-క్లస్టర్ సుదీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పూలచింత టిడిపి నాయకుడు బండేగురుస్వామి, నాగలదిన్నె గ్రామ నాయకులు డా.ఈరన్న, జబ్బార్, తిమ్మప్ప, శాంతన్న, రవి, కిషోర్, గౌస్, మునాఫ్,వీరేష్, వడ్డే శీనులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాసీంవలి మాట్లాడుతూ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు క్లస్టర్ -1 పరిధిలో మహానాడును విజయవంతం చేసిన నాగలదిన్నె టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు మిగతా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్తమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, ఉదయ్ గౌడ్, వెంకటప్ప, సామెల్, కృష్ణ, సత్యారెడ్డి, మిట్టసోమాపురం ఎంపీటీసీ వీరేష్, కృష్ణ, జయరామ్, హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనంత తల్లిపాల కేంద్రాన్ని సందర్శించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు భాస్కర్ నాయుడు

**పుట్టపర్తి: ప్రజా జ్యోతి న్యూస్:మే 30: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:** డాక్టర్ హేమలత డి సీ ఎస్ ఆధ్వర్యంలో అనంతపురం జనరల్ హాస్పిటల్ నందు మిషన్ వాత్సల్య లో భాగంగా అనాథ పిల్లలకు తల్లిపాలు పంపిణీ కార్యక్రమాన్ని తిలకించారు అందులో పాలు ఎలా సేకరిస్తారు భద్రత ఏమిటీ స్వచ్ఛంద విరాళం ప్రసవం తర్వాత అదనంగా పాలు ఉన్న తల్లులు దురదృష్టవశాత్తూ పిల్లలు దూరమైన తల్లుల నుంచి వారి సమ్మతితో పాలను సేకరిస్తారు. వైద్య పరీక్షలు పాలు ఇచ్చే తల్లులకు ముందుగా హెచ్ ఐ వీ హెపటైటిస్-బి హెపటైటిస్-సి వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారు ఆరోగ్యంగా ఉన్న వారి నుంచే పాలు సేకరిస్తారు. పాశ్చరైజేషన్: సేకరించిన పాలను క్లీన్ రూమ్ ల్యాబ్‌లో 62.5శీజ వద్ద 30 నిమిషాల పాటు పాశ్చరైజేషన్ చేస్తారు దీనివల్ల పాలలో ఉండే హానికర బ్యాక్టీరియా నశించి పోషకాలు అలాగే ఉంటాయి. నిల్వ సామర్థ్యం ఈ పాలను -20శీజ డీప్ ఫ్రీజర్లలో భద్రపరుస్తారు ఇలా భద్రపరిచిన పాలు దాదాపు 3 నుండి 6 నెలల వరకు సురక్షితంగా ఉంటాయని డాక్టర్ హేమలత తెలియజేశారు. ఈ మిల్క్ బ్యాంకుల ద్వారా సేకరించిన పాలను తల్లి లేని అనాథ శిశువులు దత్తత తీసుకున్న చిన్నారి బేబీలు బరువు తక్కువగా పుట్టిన పిల్లలు. అనారోగ్యం వల్ల లేదా ఆపరేషన్ వల్ల తల్లులు పాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న శిశువులు వినియోగించుకోవచ్చని డాక్టర్ హేమలత తెలియజేశారు ఈ విషయంపై వారు ప్రత్యేక



చొరవ చూపిస్తున్నారు దీనితో పాటుగా రాష్ట్రంలోని అనాథ పిల్లల సంరక్షణ కోసం ఏపీ ప్రభుత్వం ‘మిషన్ వాత్సల్య పథకం ద్వారా మరియు ప్రత్యేక పెన్షన్ల ద్వారా కూడా ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇది ఎంతో మంచి విషయమని ఎన్ హెచ్ ఆర్ సి అండ్ ఎన్డిటి అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ నాయుడు ఉపాధ్యక్షులు వెంగమేష్ చౌదరి తెలియజేశారు

# మీముందుకు స్వచ్ఛరథం!..

**వస్తుమార్పిడి విధానం రాష్ట్ర ప్రభుత్వం మీకోసంఏర్పాటు!..**

**ఓఅద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం!..**

**స్పెషల్ ఆఫీసర్,మండల అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్!..**





**వి.ఆర్.పురం మే30(ప్రజాజ్యోతి ప్రతినిధి)** త్వరలో స్వచ్ఛరథం వస్తుమార్పిడి విధానాన్ని,గవర్న్ మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆధ్వర్యంలో త్వరలో పంచాయతీ రాజ్ నిర్ణయం ప్రజల ముందుకు వస్తుందని,మండల అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్, తెలిపారు.శనివారం ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ, మినీమార్ట్ తరహాలో నిత్యావసర సరుకుల ఏర్పాటు చేస్తారని వివరించారు. మినీమార్ట్ తరహాలో”స్వచ్ఛరథం”మీఇంటి ముందుకు వస్తుందని,తడిచెత్త!..పొడిచెత్త!.. వేరువేరుగా సేకరించి పారిశుధ్య కార్మికులకుఇస్తే,సబ్బులు, సాంపులు, పేస్టులు,బాక్స్ లు, కొబ్బరినూనె,పల్లీలు, సెనగలు అల్లం, వెల్లుల్లి,పప్పులు,తదితర నిత్యావసర సరుకులు ఇస్తారని,ఇది రాష్ట్రప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు.మనదగ్గర ఉన్నపాతఎలక్ట్రానిక్ వస్తువులు, పుస్తకాలు,ప్లాస్టిక్, బట్టలు,వాటర్ బాటిళ్ళు,తీసుకొని మీకు కావాల్సిన వస్తువులు వస్తుమార్పిడి ద్వారా తీసుకునేందుకు అద్భుతమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. పేర్కొన్నారు. పొడి చెత్తను గుర్తింపు పొందిన ఆదరైజ్డ్ సైంట్ పిక్ ద్వారా,క్రాఫ్ బెండర్ ద్వారా రీసైక్లింగ్ చేస్తారు.తడిచెత్తను ఎస్.డబ్ల్యూ.పి.సి ద్వారా వర్మికం కంపోస్టుగా మారుస్తామని. ఇలా ఊరురా సేకరణచేస్తే ఊర్లు శుభ్రంగా ఉంటాయి.ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని స్పష్టంచేశారు.నిత్యం గ్రామాల్లోకి స్వచ్ఛరథం వస్తుందని,వేస్ట్ పరికరాలు, ప్లాస్టిక్ ను,పేపర్లను, వారికిచ్చి మీకుకావాల్సిన నిత్యావసరాలు తీసుకోవచ్చునని సూచించారు. మీముందుకు వస్తుందని అన్నారు.

# పేదల స్థలాలు కంపెనీలకు ధారాదత్తం చేస్తారా దవులూరి దొరబాబు తీవ్ర ధ్వజం

**--రామేశ్వరం మెట్ట లేఔట్‌లో కాలుష్య పరిశ్రమపై తీవ్ర ఆగ్రహం**

**--ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజలకు సమాధానం చెప్పాలని దొరబాబు డిమాండ్**





**కాకినాడ జిల్లా మే 30 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం నియోజకవర్గంలో పేదల సొంతింటి కలపై స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మరియు కూటమి ప్రభుత్వం కక్షగట్టాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగనన్న ప్రభుత్వంలో 11 గ్రామాల పేదలకు ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన రామేశ్వరం మెట్ట లేఔట్ స్థలాలను నేడు కాలుష్య పరిశ్రమకు కట్టబెట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చినరాజప్ప ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్న కాలంలో ఈ నియోజకవర్గంలో పేదలకు ఒక్క సెంటు భూమి కూడా ఇవ్వలేదని దవులూరి దొరబాబు విమర్శించారు.పేదవాడికి ఇల్లు కట్టించి ఇచ్చే చేతకాని వారు,ఇప్పుడు ఉన్న స్థలాలను కూడా లాక్కోవడం దుర్మార్గమని ఆయన అన్నారు.11 గ్రామాల లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ‘చెత్త నుండి కరెంటు’ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.పేద ప్రజలను కాలుష్యం, చెత్తకుప్పల మధ్య జీవించమని శాసించే హక్కు ఎవరిచ్చిందని ప్రశ్నించారు.లబ్ధిదారులకు ప్రత్యామ్నాయం చూపించకుండా గ్రామసభల పేరుతో తూతూమంత్రంగా భూములు కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు.ఈ నిర్ణయాలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రామేశ్వరం మెట్ట లేఔట్‌ను సందర్శించిన అనంతరం ఆర్డీఓ కు వినతిపత్రం సమర్పించిన దవులూరి దొరబాబు అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు.“అధికారంలో ఉండి పేదలకు ఒక్క గజం స్థలం ఇవ్వలేని చినరాజప్ప... జగనన్న ఇచ్చిన స్థలాలను కంపెనీలకు దారపోతుంటే చూస్తూ ఊరుకోం.నిరుపేదల ఇళ్ల స్థలాల్లో చెత్త పరిశ్రమ పెడితే అసెంబ్లీని ముట్టడిస్తాం.పేదవాడి స్థలంలో పరిశ్రమ పెట్టనిచ్చే ప్రసక్తే లేదు” అని హెచ్చరించారు.వివాదాస్పద నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని,లేఔట్ ప్రాంతం నుండి పరిశ్రమను తరలించాలని,ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

# హెచ్చరిక నిర్వాసితుల సొమ్ములో ఒక్క రూపాయి తగ్గించినా ఊరుకునేది లేదు!..

**ఎం.పీ.పీ కారం లక్ష్మి!..**

**వి.ఆర్.పురం,మే,30(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఎంతోమంది నిర్వాసితులు పోలవరం ప్రాజెక్టు కోసం,సర్వంత్యాగానికి సిద్ధమైతే ప్రభుత్వం నిర్వాసితులను క్షోభకు గురిచేస్తే సహించేదిలేదని,చట్టబద్ధంగా, జీ.వోల ప్రకారం రావలసిన ప్రతి పైసా నిర్వాసితులకు అందించి తీరాల్సిందేనని ఎం.పి.పి కారం లక్ష్మి,సూచించారు. శనివారం, ఆమె "ప్రెస్ నోట్" విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోతున్న శబరిరాయిగూడెం, సోములగూడెం నిర్వాసితుల ఇంటి స్ట్రక్చర్ వాల్యూషన్ (గృహ నిర్మాణ విలువ) డబ్బుల్లో ఒక్క రూపాయి తగ్గించినా ఊరుకునేది లేదని,హెచ్చరించారు. శబరిరాయిగూడెంలో, ఎస్.డి.సి,ముందు నిర్వాసితులు చేసిన ఆందోళనపై ఆమె స్పందిస్తూ ,అధికారుల తీరుపై ఎం.పీ.పీ కారం లక్ష్మి, ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్వాసితులకు ఇదివరకే ఖరారు చేసిన స్ట్రక్చర్ వాల్యూషన్ విలువలో ఏకంగా లక్ష రూపాయల వరకు తగ్గిస్తామని ఎస్.డి.సి, చెప్పడం అత్యంత దుర్మార్గమైన చర్య, సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ ఆదివాసీ,గిరిజన,గిరిజనేతర నిర్వాసితుల పొట్టగొట్టాలని చూడటం సమంజసం కాదని సూచించారు.చట్టాలు,జీ.వో,లను తుంగలో తొక్కుతున్నారని పద్ధతి మార్చుకోవాలని చెప్పారు.లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.2013 భూసేకరణ చట్టం (యాక్టు 2013) ప్రకారం నిర్వాసితులకు పునరావాసం, నష్టపరిహారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వం విడుదలచేసిన జీ.వో,ల (ఆర్డఆర్,జీ.ఓ,) ప్రకారం నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీలు,ఇంటివిలువలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టెక్నికల్ అంశాల నెపంతోనో, రీ-సర్వేలపేరుతోనో ఉన్న విలువను తగ్గించడం చట్టవిరుద్ధమని,ఒక్క శబరిరాయిగూడెం, సోములగూడెం, మాత్రమే కాదు.. వి.ఆర్.పురం మండలంలో ఇంకా చాలా మంది నిర్వాసితులకు ఇంటి వెలివేషన్ డబ్బులు ఖాతాల్లో పడలేదని, దీనివల్లవందలాది కుటుంబాలు తీవ్రఆందోళనలో, మానసికవేదనలోబతుకుతున్నాయని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించాలని,ఆమె డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేయాలని, లేనిపక్షంలో మండల వ్యాప్తంగా నిర్వాసితులను ఏకంచేసి పెద్ద ఎత్తునఉద్యమిస్తామని,ఆమెఅన్నారు.తక్షణమే ఉన్నతాధికారులు జోక్యంచేసుకుని టెక్నికల్ సమస్యలను పక్కనబెట్టి, పెండింగ్‌లోఉన్న ఇంటి వెలివేషన్ డబ్బులను మరియు పూర్తిస్థాయి ప్యాకేజీని ప్రతి కుటుంబానికి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పోలవరం నిర్వాసితులకు ఏఒక్కరికైనా అన్యాయం జరిగినా పోరాటం ఆగదని నిర్వాశిత పేదలను ఏకంచేసి అమరావతిలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కి చేరేలా ఉద్యమిస్తామని చెప్పారు.



2022 వరదల్లో అప్పటి ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ముఖ్యమం త్రి,నారా చంద్రబాబు నాయుడు, మాట్లాడిన మాటలు. మర్చిపోయారాని,ఆమె ప్రశ్నించారు. మాటలు కాదు చేతల్లో చూపాలని సూచించారు.

# ఉప్పాడ గ్రామంలో ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం

**--భరోసా కల్పించిన జనసేన నాయకులు**

**కాకినాడ జిల్లా మే 30 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయ చెక్కులు అందజేశారు.ఇటీవల ఉప్పాడ గ్రామానికి చెందిన కొందరు మహిళలు జీవనోపాధి కోసం చేపల విక్రయ నిమిత్తం సామర్లకోటకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళతో పాటు ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందడం తీవ్ర విషాదానికి దారితీసింది.ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను పాడా పిడి శివరాం ఆధ్వర్యంలో పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు),మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు,ఓదూరి కిషోర్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెందవద్దని,జనసేన పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు.ముఖ్యంగా మృతుల పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు



అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తోందని,ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలబడటమే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు తెలిపారు.తక్షణ ఆర్థిక సహాయం ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల పట్ల ఉన్న బాధ్యతాయుత నాయకత్వాన్ని మరోసారి చాటిచెప్పారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు సూరిశెట్టి జయకృష్ణ,దానం లాజర్ బాబు,పెంకే జగదీష్,కంచర్ల భ వాని శంకర్,వంకా కొండబాబు, మొగలి అప్పారావు,నక్కా నారాయణమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్య ప్రకాష్, స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ నుండి విసన్నపేట వరకు బీటీ రోడ్ అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తుండడంతో ప్రజల హర్షం







**జి.కొండూరు :(మే 30,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడ నుండి వెలగలేరు మీదగా విసన్నపేట 60 కిలోమీటర్ల వరకు బీటి రోడ్డును అలాగే గ్రామాల్లో సిసి రోడ్లను రాజశ్రీ వారు నూతన రోడ్లు నిర్మిస్తూ ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు,రైతులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం పలువురు గ్రామ ప్రజలు పత్రికా ముఖంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఈ రహదారి గుంటల పడి అధ్వానంగా మారిందని,ఈ రహదారుల ప్రయాణించాలంటే ప్రయాణికులు పలు వాహనదారులు భయపడిపోయారన్నారు. ప్రధానంగా ఈ రహదారిలో ఇటుక బట్టి వాహనాలు,ఎర్రమట్టి,క్వారీ వాహనాలు భారీ వాహనాలు ప్రతినిత్యం తిరుగుతుండడంతో రహదారి పెద్ద పెద్ద గుంటల పడి ఆ గుంటలో ద్విచక్ర వాహనాలు పలు అనేక ప్రమాదాలు జరిగిన పరిస్థితులు లేకపోలేదన్నారు.ఇప్పటికే ఈ రహదారుల్లో రాజశ్రీ కంపెనీ కాంట్రాక్టర్ గ్రామాల్లో లెఫ్ట్ మూడున్నర మీటర్ల,రైట్ మూడున్నర మీటర్ల చొప్పున మొత్తం ఏడు మీటర్లు సిసి రోడ్లు నాణ్యతగా పటిష్టంగా నిర్మిస్తున్నారని అలాగే బీటీ రోడ్ 8 కిలోమీటర్లు చొప్పున నిర్మించేటందుకు రహదారిని క్లీన్ చేస్తూ పనులు వేగవంతం జరుగుతున్నాయని ఆయా గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ఆగకుండా బిల్లులు త్వరితగతిన మంజూరు చేయించి వర్షాకాలం వచ్చే లోపు రహదారిని నిర్మించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# రైతులకు సబ్సిడీ కింద పిల్లి పెసర విత్తనాలు పంపిణీ

**చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు..!!**

**జి.కొండూరు :( మే 30,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల కేంద్రము లోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడీ కింద పిల్లి పెసర విత్తనాలను మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు గారు లంక నాగేశ్వరరావు ( నాని ) , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు అందజేశారు, అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర రైతులకు విత్తనాలు, ఎరువులు ఆలస్యం లేకుండా ప్రభుత్వం అందజేస్తుందని, గౌరవ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెజవాడ




వెంకటేశ్వరరావు, పజ్జూరు శ్రీనివాసరావు, రైతు సోదరులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన ఏలేశ్వరం మండల సర్వసభ్య సమావేశం

**--ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు హాజరు**

**--అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష**

**--పారదర్శకంగా,బాధ్యతగా పనిచేయాలని అధికారులకు ఎంపీపీ సూచన**

**--రైతులకు విత్తనాలు,విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి**




**కాకినాడ జిల్లా మే 30(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. గత సమావేశాల్లో లేవనెత్తిన స్థానిక సమస్యలపై ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధికారులను వివరాలు కోరుతూ, పనుల పురోగతిని సమీక్షిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో అధికారులు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.వచ్చే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు,వ్యవసాయ పరికరాలు సమయానికి అందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండల పరిధిలో వివిధ శాఖల్లో బదిలీపై వెళ్లుతున్న ఉద్యోగులకు ఈ సమావేశంలో ఘనంగా వీడ్కోలు పలికారు.అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులు కలిసి ఆత్మీయ స్వాగతం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, వైస్ ఎంపీపీలు చిక్కాల రాజలక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవరాజు,ఎంపీటీసీలు పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, బుద్ధ సత్యవతి, కాలారి గిరీష , లింగంపర్తి, ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, సూతి బూరయ్యతో పాటు పలువురు మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గత మూడు మాసాలుగా జీతల్లేవు..

**ప్రభుత్వం అర్థంచేసుకోని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విన్నపం!..**



**వి.ఆర్.పురం,మే30(ప్రజాజ్యోతిప్రతినిధి)** గత మూడు నెలలనుండి ప్రాథమికఆరోగ్యకేంద్రం లో కాంట్రాక్టు ఉద్యోగులుకు జీతాలు లేక,కిరాణా దుకాణాల్లో సరుకులుఅరువు ఇవ్వక, ఇంటి కిరాయిలు కట్టలేక చాలా ఇబ్బంది పడుతున్నారని,కారణం వీరికి గతంలోసి.ఎఫ్.ఎం.ఎస్,నుండి జీతాలు ఇచ్చేవారని,గత మర్చి 2026 నుండి నిధిపోర్టల్ నుండి జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందని,ఇంత వరకు నిధి పోర్టల్లో వైద్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగాలు పూర్తివివరాలు నమోదు కాలేదని,వీటి వలన ఉద్యోగులు అందరు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని కాట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం,మీడియాకు,ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ.ఎం.ఐ.లు,ఇంటి అద్దెలు,పిల్లలు చదువుల ఫీజుల,నిత్యవసరసరుకులు కొనలేక ఇబ్బంది పడుతున్నామని వివరించారు. మా యొక్క బాధలను అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వం వెంటనే నిధి పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఆదుకుంటారని,విజ్ఞప్తి చేశారు. అలాగే ఏజెన్సీఏరియా లో 10,15 సంవత్సరాలునుండి పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని,మిగిలిన వారికీ100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో శ్రీనివాస్,రత్తయ్య, మీనా,శాంతి ప్రియా, ప్రియాంక, సుబ్బమ్మ,మంగ,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆదుకోవాలి.

**ప్రకృతి విపత్తు కింద చేనేత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలి.**

**ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీరణాల శివ నారాయణ.**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** జమ్మల మడుగు నియోజకవర్గం నందు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రజల జీవితాలు అతలా కుతలం అయ్యాయని ముఖ్యంగా చేనేత కుటుంబాలు సర్వం కోల్పోయారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరనాల శివ నారాయణ తెలిపారు.శనివారం నాడు మొరగుడి లో వర్షానికి నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ ఎప్పుడూ లేనంత విధంగా జమ్మలమడుగు లో గాలీ,వాన బీభత్సం విధ్వంసం సృష్టించింది అన్నారు.ఈ వర్షం భీభత్సం ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా చేనేత కార్మికుల ఇళ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయని,జీవనాధారం అయిన మగ్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయని లక్షలలో ఆస్తి నష్టం జరిగిందని అన్నారు.ఇప్పుడు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు.అధికారులు తక్షణమే నష్టపోయిన చేనేత కార్మికుల కుటుంబాలను సందర్శించి సర్వే నిర్వహించి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా చూడాలని ప్రభుత్వం కూడా చేనేతలు ఆదుకోవాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో నాయకులు పాల.నారాయణ,రామయ్య,బాషా,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పట్టణాభివృద్ధికి మరో మైలురాయి సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం

**విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి కీలక అడుగు**

**రూ.7 కోట్లతో ఆధునిక సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ.**

**బాపట్ల మే 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వేగంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల పట్టణానికి మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించే లక్ష్యంతో బాపట్ల డీఎస్పీ కార్యాలయ రోడ్డులో రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ భూమిపూజ నిర్వహించారు. విద్యుత్ రంగంలో ఆధునికీకరణకు ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే పట్టణంలో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా, సమర్థవంతంగా మారనుంది. పెరుగుతున్న జనాభా, వాణిజ్య కార్యకలాపాలు, భవిష్యత్ అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం విశేషంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన



నాయకులు, కూటమి ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లస్టర్ ఏర్పాటుతో నేత కార్మికులకు ప్రయోజనం

- క్లస్టర్ ఏర్పాటుకు 5 ఎకరాల స్థలం కేటాయింపు
- స్థలానికి ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్న తక్షణమే పరిశీలించాలి
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్
- క్లస్టర్ ఏర్పాటుతో పొందూరు వస్త్రాలకు విస్తృత మార్కెట్
- ఎంతో మందికి మెరుగైన ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్** :పొందూరు లో చేనేత ఖాదీ , క్లస్టర్ ల ఏర్పాటుతో ఖాదీ ,చేనేత కార్మికులతో పాటు వడుకు కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఖాదీ ,చేనేత క్లస్టర్ల కోసం రెవెన్యూ అధికారులు సూచించిన సర్వే నెంబర్ 310-3 లో ఉన్న స్థలాన్ని ఆయన శనివారం పరిశీలించారు. పొందూరు ఖాదీకి ఉన్న విశిష్ఠత ,చేనేతవస్త్రాల నాణ్యతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పొందూరు లో క్లస్టర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. పొందూరు లో క్లస్టర్ ల ఏర్పాటుకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ స్థలానికి ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్న వెంటనే పరిశీలించి స్థలాన్ని సిద్ధం చేయాలని తహసీల్దార్ ఆర్ వెంకటేష్ ను ఆదేశించారు. క్లస్టర్ ఏర్పాటు తో ఖాదీ ,చేనేత వస్త్రాలకు విస్తృత మార్కెట్ సౌకర్యం కలుగుతుందన్నారు. తద్వారా ఖాదీ ,చేనేత వస్త్రాలకు మరింత ప్రచారం లభిస్తుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుతో పొందూరు లో చాలా మందికి ఉద్యోగాలతో పాటు మెరుగైన ఉపాధి కలుగుతుందన్నారు. అనంతరం క్లస్టర్ తాత్కాలిక పరిపాలనా భవనం కోసం పొందూరు లోని సాయిబాబా చేనేత సహకార సంఘం ఆవరణంలో ఉన్న భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి భవనాన్ని సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే క్లస్టర్ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,మేజర్ పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీష్ , ఏ.పి. ఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా, నియోజకవర్గ సమీక్ష సమావేశం మరియు నూతన కమిటీ నియామకం బీఎస్పీ

**మే 30 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** బహుజన సమాజ్ పార్టీ స్థానిక ఎమ్మిగనూరు ప్రైవేట్ హాల్ నిర్వహించిన జిల్లా, నియోజకవర్గ సమీక్ష సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ హాజరై, పార్టీ బలోపేతం మరియు భవిష్యత్తు కార్యాచరణపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో భాగంగా జిల్లా కమిటీకి సంబంధించిన కీలక నియామకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ గారి ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శిగా రేపల్లె నాగన్న, జిల్లా కోశాధికారిగా షేక్ మహమ్మద్ సలీం లను రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ అధికారికంగా ప్రకటించారు. జిల్లాలో పార్టీని మరింత అట్టడుగు స్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ఈ నూతన నియామకాలు ఎంతగానో దోహదపడతాయి. నూతనంగా ఎన్నికైన రేపల్లె నాగన్న, షేక్ మహమ్మద్ సలీం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతారని ఆశిస్తున్నాను. నూతనంగా నియామకమైన జిల్లా కార్యదర్శి రేపల్లె నాగన్న మరియు కోశాధికారి షేక్ మహమ్మద్ సలీం లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ కీలక



బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ బొగ్గుల వనమన్న, జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు, ఉపాధ్యక్షులు బోయ రవికుమార్, సలహాదారులు సుంకన్న, జనరల్ సెక్రెటరీ రామలింగయ్య నియోజకవర్గాల అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప, మాలపల్లి సుధాకర్, వహీద్, ఇంచార్జ్ ప్రశాంత్, యాకోబు మండల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నూతన బాధ్యతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎర్ర బోర్ గ్రామంలో ఐస్ క్రీములో బల్లి ప్రత్యక్షం



**చింతూరు మే 30 ప్రజాజ్యోతి** చత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా ఎర్రబోర్ ఎర్ర బోరు గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకలో ఐస్ క్రీమ్‌కు సంబంధించిన దిగ్భ్రాంతికరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం, ఆ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు విక్రయదారులు ఐస్‌క్రీం అమ్ముతున్నారు. ఆ ఐస్‌క్రీంలో ఒక బల్లి కనిపించిందని చెప్పడంతో, అక్కడున్న వారిలో కలకలం రేగింది. ఈ సంఘటన గురించి తెలుసుకున్న ప్రజలు ఐస్ క్రీమ్ తినడం మానేసి, ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఈ విషయాన్ని సంబంధిత శాఖ గానీ, పరిపాలన యంత్రాంగం గానీ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. ఆహార పదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పదంగా ఉన్న ఏవైనా ఆహార పదార్థాల గురించి యాజమాన్యానికి తెలియజేయాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, కలుషితమైన ఆహార పదార్థాల వినియోగం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపుతుందని, అందువల్ల శుభ్రమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే ఉపయోగించాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దయచేసి పిల్లలను అలాంటి ఐస్ క్రీమ్ బండ్లకు దూరంగా ఉంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.


# ఎరువుల కార్డు ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ

**మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోక్ దళ్**

**హోళగుంద, మే 30, ప్రజా జ్యోతి న్యూస్ -**



రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో, ఎలాంటి అవకతవకలు లేకుండా అందేలా చూసేందుకు వ్యవసాయ శాఖ సరికొత్త మార్గదర్శకాలను విడుదల చేసిందని,ప్రైవేట్ డీలర్లు, సహకార సంఘాలు (సొసైటీలు), మరియు రైతు సేవ కేంద్రాల పరిధిలో యూరియా, డి.ఎ.పి పంపిణీని మరింత పారదర్శకం చేయడానికి కఠినమైన విధివిధానాలను అమలులోకి తెచ్చారనీ మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోక్ దళ్ అన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ ఎరువులు అందేలా చూడటమే లక్ష్యంగా తెచ్చిన ఆ 8 ముఖ్యమైన నియమాలు ఉన్నాయన్నారు.



యూరియా పంపిణీ కార్డు ఖరీఫ్ 2026

మండలం..............................., కర్నూలు జిల్లా

కార్డు నెం. :

రైతు పేరు :

నివాస (గ్రామము) : తండ్రి పేరు :

ఆధార్ లింక్డ్ మొబైల్ నెం.: ఆధార్ నెంబర్ :

Unique రైతు ID :

భూమి సాగు వివరములు

RSK పేరు :

| వివరములు | ఖాతా నెంబర్ | సర్వే నెంబరు | మొత్తము విస్తీర్ణము (ఎకరములలో) | సాగు విస్తీర్ణము (ఎకరములలో) |
|---|---|---|---|---|
| యాజమానిగా | | | | |
| కౌలుదారుగా | యాజమాని పేరు : | | ఆధార్ నెం.: | |
| | | | | |
| ఇతర సాగుదారులు | | | | |

పంట పేరు :

| యూరియా పంపిణీ వివరములు | అనువమైన బస్తాల సంఖ్య | తీసుకున్న బస్తాల సంఖ్య | డీలర్ పేరు/ సొసైటీ / RSK పేరు | తీసుకున్న తేది | బ్యాలన్స్ బస్తాల సంఖ్య | ఇచ్చిన వారి సంతకము |
|---|---|---|---|---|---|---|
| 1వ విడత | | | | | | |
| 2వ విడత | | | | | | |
| 3వ విడత | | | | | | |

Signature of Village Agriculture Assistant

Signature of Mandal Agricultural Officer

**1. 'నో కార్డ్ – నో ఎరువులు' విధానం**

ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఎరువుల కార్డు తప్పనిసరి చేశారు. కార్డు లేని వారికి యూరియా లేదా డి.ఎ.పి పంపిణీ చేయబడదు.

**2. కార్డు తెస్తేనే ఎరువుల అందజేత**

రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చేటప్పుడు ఖచ్చితంగా తమ ఎరువుల కార్డును వెంట తీసుకురావాలి. కార్డు చూపిస్తేనే డీలర్లు ఎరువులను అందజేస్తారు.

**3. పర్మిట్ స్లిప్ తప్పనిసరి**

రైతులకు యూరియా లేదా డి.ఎ.పి ఇవ్వాలంటే ఎరువుల కార్డుతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించి రాసిచ్చిన 'పర్మిట్ స్లిప్' ఖచ్చితంగా ఉండాలి.

**4. కార్డు వెనుక రికార్డు నమోదు**

రైతుకు ఎరువులు ఇచ్చిన వెంటనే, ఆ కార్డు వెనుక భాగంలో ఎరువులు ఇచ్చిన తేదీ, బస్తాల సంఖ్యను నమోదు చేసి, డీలర్ సంతకంతో కూడిన స్టాంప్ వేయడం తప్పనిసరి.

**పరిమితికి మించి ఇవ్వరాదు**

వ్యవసాయ శాఖ జారీ చేసిన పర్మిట్ స్లిప్‌లో పేర్కొన్న పరిమాణం కంటే ఒక్క బస్తా కూడా అదనంగా ఇవ్వడానికి వీల్లేదు.

**రైతువారీ రిజిస్టర్ నిర్వహణ**

రైతులకు పంపిణీ చేసిన ప్రతి యూరియా, డి.ఎ.పి బస్తా వివరాలను 'రైతువారీ రిజిస్టర్'లో ఎప్పటికప్పుడు డేటా రూపంలో నమోదు చేయాలి.

**అధికారులకు నివేదిక**

ప్రతి లోడ్ ఎరువుల పంపిణీ పూర్తి కాగానే.. దానికి సంబంధించిన రైతుల వివరాలు, పర్మిట్ స్లిప్పులను మండల వ్యవసాయ అధికారికి అందజేయాలి.

**స్టాక్ సమాచారం**

దుకాణానికి కొత్తగా ఎరువుల స్టాక్ వచ్చిన వెంటనే, ఆ సమాచారాన్ని ఆలస్యం చేయకుండా సంబంధిత వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. ఈ విధివిధానాలు ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేయడమే కాకుండా, నిజమైన రైతులకు సరైన ధరకే ఎరువులు అందేలా దోహదపడతాయి. పంపిణీ ప్రక్రియలో ఈ నియమాలను ఖచ్చితంగా పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# ఎంసీఏ లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన టీ.జి.భావన



**గుంతకల్లు మే 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న టీజీ. మీసాల సురేష్, టీజీ మీనా దంపతుల కుమార్తె జి. భావన గుత్తి గేట్స్ కాలేజీలో ఎంసీఏ చదువుతున్నది. శనివారం ఎంసీఏ విడుదల చేసిన ఫలితాలలో 92.5 ఫస్ట్ రాంక్ సాధించింది. ఈ సందర్భంగా గుత్తి గేట్స్ కళాశాల, యజమాన్యం, ఉపాధ్యాయులు మరియు పట్టణంలోని పలువురు జి. భావన ను అభినందిస్తూ, మునుముందు మరిన్ని విజయాలు సాధించి ఉన్నంత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# చాగలమర్రిలో గాలి బీభత్సం.......

**ఆటో పై నేలకొరిగిన విద్యుత్ స్తంభం.........**



**చాగలమర్రి , మే 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో శనివారం గాలి బీభత్సంగా వీచింది. స్థానిక కేరళ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఆటో పై కరెంట్ స్తంభం నేలకొరిగింది. అక్కడ స్థానికులు ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ స్తంభం తొలిగించి మరమ్మత్తులు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## చింతామణి అమ్మవారిని దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఇచ్ఛాపురం ,ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలోని కవిటి లో వెలిసి ఉన్న శ్రీ చింతామణి అమ్మవారిని శనివారం మాజీ స్పీకర్ ,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పరామర్శించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు సాంప్రదాయ బద్ధంగా, ఆలయ కమిటీ సభ్యులు మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు,శాస్త్ర యుక్తంగా నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు శ్రీ చింతామణి అమ్మవారి చిత్ర పటాన్ని అందజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ సమన్వయకర్త పాడి శ్యాం ప్రసాద్ రెడ్డి , వైఎస్ఆర్ పార్టీ నాలుగు మండలాల ఎంపీపీలు జెడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం



**కోవెలకుంట్ల:మే=30** ప్రజాజ్యోతి కోవెలకుంట్ల మండలంలోని కోవెలకుంట్ల పట్టణానికి చెందిన నటువ మనోహర్ (30 ) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం లో దుర్మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళితే నటువ మనోహర్ కోవెలకుంట్లలో నాగరాజు హోటల్ బస్టాండ్ ఎదురుగా నడుపుకుంటూ జీవనం సజించేవారు శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో హోటల్ పని ముగించుకుని వాళ్ళ అత్తగారు ఊరు అయిన గోవిందిన్నె కు వెళుతూ కంపమల్ల మిట్ట దాటిన తర్వాత గోవిందిన్నె కు వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు తనకు తాను బైక్ను కంట్రోల్ చేసుకోలేక అదుపుతప్పి కిందపడి జరిగిన ప్రమాదంలో తలకు బలమైన గాయం అయి చనిపోయినాడు. దీనిపైన అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోవెలకుంట్ల పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చేబ్రోలు కోటలంక వారి చెరువులో అక్రమ తవ్వకాలు

**పట్టించుకోని అధికారులు**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిధి చేబ్రోలు గ్రామంలో గల కృష్ణ లంక వారి చెరువులో జెసిబిలు సహాయంతో అక్రమంగా మట్టి, గ్రావెల్ తవ్వి తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాజకీయ పార్టీ ముసుగులో చేబ్రోలు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు చెరువులో విలువైన మట్టి,గ్రావెల్ ను లారీలు, టిప్పర్లలో యదేచ్ఛగా తరలిస్తూ అమ్ముకుంటున్నారని స్థానికులు తెలిపారు.రాత్రి సమయాల్లో నిబంధనకు విరుద్ధంగా చెరువు నుండి భారీ ఎత్తున గ్రావెల్,మట్టి తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పేద,మధ్యతరగతి ప్రజలు ట్రాక్టర్ మట్టిని తెచ్చుకొని సొంత పనులకు వినియోగిస్తే అనుమతులు పేరుతో సవాలక్ష ప్రశ్నలు వేసి వేధించే అధికారులు బడాబాబులు, అక్రమార్కులు వందలాది లారీల్లో అక్రమంగా రాత్రి సమయాల్లో చెరువులో మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. చెరువులో తవ్విన మట్టిని ఇతర ప్రాంతాల్లో భూములను మేరక చేయడానికి వినియోగిస్తున్నారని తెలిపారు.పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో మట్టి మాఫియా రెచ్చిపోతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చేబ్రోలు లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. .

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**చింతూరు మే 30 ప్రజా జ్యోతి** చింతూరు మండలం కుయిగురు గ్రామానికి చెందిన బండి పోసి బాబు శుక్రవారం నాడు పగలంతా ఎండలో కూలి పని చేసి గత రాత్రి వడదెబ్బకు గురై మరణించాడు.మృతుడికి భార్య బండి కుమారి, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఎండ తీవ్రతకు మృతి చెందిన బండి పోసి బాబు మరణ వార్త విన్న కుయి గురు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగి పోయారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం





**ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసిన వారే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారు**

**---- ఎంపీపీ నూర్జహాన్**

**హోళగుంద, మే 30, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది ఒక సహజమైన ప్రక్రియ అని, అయితే ఉద్యోగ కాలంలో ప్రజలకు అందించిన సేవలు, సాధించిన విజయాలు, సహచరులతో ఏర్పరచుకున్న అనుబంధాలే శాశ్వతంగా నిలిచిపోతాయని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) విజయలలిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం హోళగుంద లోని ఎస్ బి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఏర్పాటు చేసిన ఘన సన్మాన, వీడ్కోలు సభలో ఎంపీడీవో విజయలలిత మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహించడం కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదని, అది ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని అన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన ఉద్యోగుల సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు సాధించవచ్చన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగి తన సుదీర్ఘ సేవా కాలంలో శాఖ అభివృద్ధికి, కార్యాలయ నిర్వహణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విశేష కృషి చేశారని ఆమె కొనియాడారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవం, జ్ఞానం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) నూర్జహాన్ మాట్లాడుతూ, పదవీ విరమణ అనేది ఒక ఉద్యోగి జీవితంలో భావోద్వేగభరితమైన సందర్భమని, ఎన్నో సంవత్సరాల పాటు ఒక కుటుంబంలా కలిసి పనిచేసిన సహచరులను విడిచి వెళ్లడం సులభం కాదన్నారు. అయితే ఉద్యోగ జీవితంలో సాధించిన విజయాలు, ప్రజల ప్రేమాభిమానాలు, సహచరుల గౌరవమే ఒక ఉద్యోగికి నిజమైన సంపద అని చెప్పారు. ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని ఆమె వివరించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగి తన సేవా కాలంలో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, కార్యాలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు ఆమె కార్యనిర్వహణలో చూపిన నిబద్ధత, సహచరుల పట్ల చూపిన ఆప్యాయత, ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రదర్శించిన చొరవను కొనియాడారు. కార్యాలయంలో ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎంపీడీవో విజయ లలితను శాలువాతో ఘనంగా సత్కరించి పూలమాలలు వేసి జ్ఞాపికలు అందజేశారు. సహచరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన పదవీ విరమణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఎంపీపీ తనయుడు ఈసా పంచాయతీ కార్యదర్శులు నాగరాజు రాజ్ కుమార్ మొహమ్మద్ షఫీ ఉల్లా నాగరాజు రంగస్వామి శ్రీను ఉమామహేశ్వరి రామాంజనేయులు లోకేష్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప వైస్ ఎంపీపీ తనయుడు కేంచప్ప మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలు, కృతజ్ఞతా భావాలతో నిండిన వాతావరణంలో జరిగింది.

# మహిళల రక్షణకు బాపట్ల పోలీసుల ప్రత్యేక కార్యాచరణ








**ఆపరేషన్ దండాయన'తో నేరస్థులకు గట్టి హెచ్చరిక**

**జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్**

**బాపట్ల మే 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల పట్టణంలో నిర్వహించిన మహిళా భద్రత, సాధికారత అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పాల్గొని మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ దండాయన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో బాపట్ల జిల్లా పోలీసు శాఖ రాజీపడే ప్రసక్తే లేదని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు మహిళా సంబంధిత కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, న్యాయస్థానాల్లో బలమైన ఆధారాలతో కేసులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో ఇప్పటికే పలువురు నిందితులకు కోర్టుల ద్వారా కఠిన శిక్షలు ఖరారయ్యాయని వెల్లడించారు. మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని, విద్యాసంస్థలు, గ్రామాలు, ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో శక్తి యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా పోలీసు సేవలను వెంటనే పొందవచ్చని వివరించారు.సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, బహుమతుల పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ను నమ్మవద్దని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి డబ్బులు దోచుకునే ముఠాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే 1930 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళల భద్రత కుటుంబ, సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్న ఎస్పీ, మహిళలకు అండగా బాపట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు లక్షల వ్యయంతో సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ ఆధ్వర్యంలో







**అంగన్వాడి కేంద్రం ఆరోగ్య ఉప కేంద్రం పునరుద్ధరణ**

**చింతూరు మే 30 ప్రజాజ్యోతి** యాష్ టెక్నాలజీస్ సి ఎస్ ఆర్ సహకారంతో సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ పేగ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం మరియు ఆరోగ్య ఉపకేంద్రాన్ని నాలుగు లక్షల రూపాయల వ్యయంతో పునరుద్ధరించింది. ఈ రెండు భవనాలను ఈరోజు యాష్ టెక్నాలజీస్ సి ఎస్ ఆర్ ప్రతినిధులు, సమరిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు రామ్ కుమార్ బోర్డు సభ్యులు ఆర్.వి. ప్రసాద్ , ప్రాజెక్ట్ మేనేజర్ సంజయ్ , చింతూరు డివిజన్ సీడీపీఓ , పేగమాజీ సర్పంచ్ చంద్రయ్య గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉండటంతో చిన్నపిల్లలు, గర్భిణీలు మరియు సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఆరోగ్య ఉపకేంద్రంలో గర్భిణీల పరీక్షలు మరియు రోగుల సేవలకు సరైన స్థలం లేక మహిళలు అసౌకర్యకర పరిస్థితుల్లో కూర్చోవాల్సి వచ్చేది. ఈ పునరుద్ధరణతో గ్రామంలోని ఈ రెండు ప్రధాన సమస్యలు పరిష్కారమయ్యాయి. ఈ కేంద్రాల అభివృద్ధితో గ్రామంలో ఆరోగ్య సేవలు, పోషకాహార సేవలు మరియు చిన్నపిల్లల విద్యా సేవలు మరింత మెరుగుపడనున్నాయి. గ్రామస్తులు, వాలంటీర్లు, సి ఎస్ ఆర్ భాగస్వాములు మరియు సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ సంయుక్త కృషితో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. గత కొంతకాలంగా శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రం ఆరోగ్య ఉప కేంద్రం పునరుద్ధరణకు సహాయ సహకారాలు అందించిన సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థకు పేగ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గిరిజ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో జిల్లా కలెక్టరెట్ ను జయప్రదం చేయండి

**నిరుద్యోగ యువత డీఎస్సీ అభ్యర్థులారా...**

**మన హక్కుల సాధన కోసం కదిలి రండి..!**

**వైకాపా యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ పిలుపు.**

**గుంతకల్లు మే 30 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేసిన కూటమి ప్రభుత్వం పై వైకాపా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బై రెడ్డి సిద్ధార్థ రెడ్డి పిలుపు మేరకు మేరకు జూన్ 1 తేదిన రాష్ట్ర వ్యాప్తంగా వైస్సార్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో దగా డీఎస్సీ పై యువత సమరభేరి నిర్వహించడం జరిగింది. అందు లో భాగంగా అనంతపురం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఛలో అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వైకాపా యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి అధికారంలోకి రాకముందు చంద్రబాబు నాయుడు తనయుడు, ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో నిరుద్యోగు లకు మేము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, తొలి సంతకం డీఎస్సీ పైనే ఉంటుందని, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా మని, లేనిపక్షంలో ప్రతి నిరుద్యోగి ప్రతి నెల 3 వేల రూపాయలు ఇస్తామని కల్లిబల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రెండు సంవత్స రాలు అవుతున్న నిరుద్యోగు లకు నిరుద్యోగ భృతి లేదు,20 లక్షల ఉద్యోగాలు లేవు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను రెండు సంవత్సరాలు పాటు వేచించి పెద్ద ఎత్తున హంగు ఆర్భాటా లు నిర్వహించి చాలీచాలని డీఎస్సీ పోస్టులు విడుదల చేస్తే అందులోనూ కూడా పేపర్ లీక్ చేయటం. డేటా డిలీట్ చేయటం జరిగింది. అంతేకాకుండా డీఎస్సీ పోస్టులు అమ్మకాలు జరిగిన ట్లు వార్తలు రావడం ఈ విషయం పైన ప్రశ్నించిన వారిపైన కేసులు పెడతామని బెదిరింపులు చేయటం. దాదాపుగా 200 మంది నిరుద్యోగులు డీఎస్సీ లో మాకు అన్యాయం జరిగిందని కోర్ట్ ను ఆశ్రయించడం ఇలా అనేకమైన సందేహాలు డీఎస్సీ పైన ఉన్నాయి. డీఎస్సీ పరీక్షలు రాసిన అభ్యర్థులను మోసం చేయటం నిజం కాదా అని ప్రశ్నించారు. వీటన్నిటి పైన ప్రశ్నిస్తున్నటువంటి యువజన విభాగం విద్యార్థి విభాగం మరియు ప్రతిపక్ష పార్టీలపై గొంతునొక్కే విధంగా పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు పేరుతో బెదిరిస్తు న్నారు. ఇప్పటికీ అనేక చోట్ల డీఎస్సీ అభ్యర్థులు నిరసనలు ఉద్యమాలు నిర్వహిస్తున్నార న్నారు. అందుచేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ముట్టడికి జూన్ 1వ తేదీ నా వైఎస్ఆర్సిపి యువజన విభాగం పిలుపునిచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించేటు వంటి చలో అనంతపురం కలెక్టరేట్ కార్యాలయానికి వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త, మాజీ శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాలతో గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం గుంతకల్, గుత్తి, పామిడి పట్టణ మండల మరియు గ్రామ, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి, కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా ఈ చలో కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిరుద్యోగులు యువతి యువకులకు కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాన్ని ఎండగట్టే విధంగా నిరుద్యోగులు నిరసన తెలిపి సత్తా చాటాలని పిలుపుని చ్చారు.



## ఎల్ఎల్సీ వంతెనను పరిశీలించిన తుంగభద్ర బోర్డు అధికారులు

మరమ్మత్తులు అనంతరం త్రాగునీటి విడుదల



**హోళగుంద, మే 30, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రం హోళగుంద, బళ్ళారి ప్రధాన రహదారికి ఆనుకొని ప్రవహిస్తున్న ఎల్ఎల్సి దిగువ కాలువ పై నిర్మించిన వంతెనకు మరమ్మత్తు చేపట్టాలని ప్రజా జ్యోతి దినపత్రిక నందు మే 19 న " ప్రమాదపుటంచున ప్రయాణం...!" శీర్షికతో కథనాన్ని ప్రచురించడంతో శనివారం తుంగభద్ర బోర్డు ముఖ్య కార్యదర్శి ఓ,ఆర్,కె రెడ్డి వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంతెనకు సంబంధించి మరమ్మత్తు పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా బళ్లారి జిల్లా ప్రజల త్రాగునీటి అవసరాల కోసం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీరు అందించాలని ఆదేశాలు అందించిందని అందుకోసం కాలువను పరిశీలించామని ప్రస్తుతం జరుగుతున్న లైనింగ్ పనులు అనంతరం నీటిని విడుదల చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర అధికారులు కర్నూలు జిల్లా ప్రజల నీటి దాహార్తిని తీర్చేందుకు తుంగభద్ర బోర్డు అధికారులకు ఇండెంట్ కోరితే నీటిని విడుదల చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఎల్ఎల్సీ దిగువ కాలువ పొడవునా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర బోర్డ్ అధికారులు సురేష్, మృత్యుంజయ నాయక్, శ్రీకాంత్ కుమార్, జడేషా, ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత వేళ.. ఉపాధి కూలీలకు 'మజ్జిగ' ఉపశమనం

**నెల్లిపాక పంచాయతీ వీరయ్యగూడెంలో వారం రోజుల పాటు పంపిణీ**

**ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం ఆధ్వర్యంలో దాతల సహకారం**

**దాతలకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపిన కూలీలు**



**ఎటపాక, మే 30 (ప్రజాజ్యోతి):** భానుడి భగభగలకు ఉపాధి కూలీలు అల్లాడిపోతున్న నేపథ్యంలో వారికి కాస్త ఉపశమనం కలిగించేందుకు ఎటపాక మండలంలో ఒక మంచి కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక పంచాయతీ వీరయ్యగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు వారం రోజుల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం పర్యవేక్షణలో, పలువురు దాతల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా, చెమటోడుస్తున్న ఉపాధి కూలీల దాహార్తిని తీర్చేందుకు ఈ విధంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎంతో అభినందనీయమైన కార్యక్రమమని పలువురు కొనియాడారు. ఈ చల్లని కార్యక్రమానికి గద్దల రమణయ్య, జగ్గవరం ఫారెస్ట్ అధికారి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ దాత ఏపూరి శ్రీధర్ లు తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గణేశుడు శ్రీనివాస్, గద్దల రమణయ్య, గోడ్ల శ్రీనివాస్, గుడిమల్ల రాము, పెన్ పవర్ వెంకట్ తదితరులు క్షేత్రస్థాయిలో ముందుండి ఉపాధి కూలీలందరికీ మజ్జిగ అందుబాటులో ఉండేలా చూసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తమపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఎండదెబ్బ తగలకుండా మజ్జిగ పంపిణీ చేసిన దాతలకు, నిర్వాహకులకు ఉపాధి కూలీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాపట్ల పట్టణ సుందరీకరణలో మరో ముందడుగు

రూ.25 లక్షలతో నిర్మించిన పార్క్ ప్రజలకు అంకితం



**బాపట్ల మే 30 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణాన్ని మరింత ఆహ్లాదకరంగా, పిల్లలకు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా మరో అభివృద్ధి కార్యక్రమం అందుబాటులోకి వచ్చింది. పట్టణంలోని పేయింటర్స్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్‌ను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తో కలిసి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి పార్క్‌ను ప్రజలకు అంకితం చేసిన అనంతరం నాయకులు పార్కులో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. చిన్నారుల ఆటవిడుపు, కుటుంబాల సాయంత్రపు విహారానికి అనువుగా ఈ పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పట్టణంలో పచ్చదనం పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, సీనియర్ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ, ఆర్డీవో గ్లోరియ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామి వైభవంగా శనివారం పూజలు





**చాగలమర్రి , మే30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూదురాళ్ళపల్లె గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూజ నిర్వహించారు. ప్రతి శనివారం దాదాపుగా 500 మంది నుంచి 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భజన బృందంతో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేస్తున్నారు. పూజకు ఉభయదారులుగా సుంకు ఈశ్వరయ్య ధర్మాపత్ని అనురాధ , తరుణ్ , శ్రీరామ్ హరిహర ప్రసాద్ ధర్మపత్ని యమునాదేవి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మహిళా కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి , ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం



**చింతూరు మే 30ప్రజాజ్యోతి** చింతూరు మండలం లోని తుమ్మిరిగూడెం గ్రామానికి చెందిన సునీత అనే గర్భిణీ ని 108 అంబులెన్స్ వాహనంలో శనివారం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు నొప్పులు రావడంతో తోలుత చింతూరు సీహెచ్సీకి కుటుంబం సభ్యులు తీసుకొచ్చారు. అక్కడ కాన్పు రాకపోవడంతో వైద్యులు పరీక్షించి భద్రాచలంబ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆమెను భద్రాచలం 108వాహనం లో తరలిస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు అధికం అవ్వడంతో రోడ్డు ప్రక్కన వాహనం ఆపి 108 సిబ్బంది ఎం.వెంకట్, ఏ.వెంకట్ ప్రసవం చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు అరెస్ట్



**దువ్వూరు,మే30(ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలానికి చెందిన మైనర్ బాలికకు వల్లూరు మండలం కోట్లూరు గ్రామానికి చెందిన ఈశ్వర్ (19) అనే యువకుడుతో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. బాలికు మాయమాటలు చెప్పి గుడిపాడు గ్రామానికి రమ్మని చెప్పి నిందితుడు మోటర్ సైకిల్?పై ఖాజీపేటలోని ఓ లాడ్జీకి తీసుకెళ్లాడు. అక్కడ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఈ నెల 26వ తేదీన జరిగింది. తల్లి ఫిర్యాదు మేరకు దువ్వూరు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మైదుకూరు పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డు లో ఉన్న ఫ్లైఓవర్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ యాదవ్ వివరాలు వెల్లడించారు. అనంతరం జ్యూడిషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది





**బుట్టాయగూడెం మే30(ప్రజాజ్యోతి):** గ్రామాలలోని మౌలిక సదుపాయాలు కల్పించి ,అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని వీరన్నపాలెంలో దశాబ్దకాలంగా కొనసాగుతున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేలా తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, వీరన్నపాలెం గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అందుకు నిదర్శనమని అన్నారు. గ్రామంలో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ఓ నిరుపేద వ్యక్తికి ఎమ్మెల్యే స్వయంగా ఆర్థిక సహాయం అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామ యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ క్రికెట్ కిట్ కొనుగోలుకు నగదు సహాయం అందించారు. యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, యువకులు, మహిళల గ్రామస్థులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో త్రాగునీటి సమస్యపై మున్సిపల్ అధికారులతో జనసేన నేత తమ్మయ్య నాయుడు చర్చలు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణంలో ప్రస్తుతం నెలకొన్న త్రాగునీటి సమస్యపై డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు కదారి తమ్మయ్య నాయుడు ఆధ్వర్యంలో నాయకుల బృందం మున్సిపల్ అధికారులతో శనివారం చర్చలు జరిపింది. పట్టణ కమిషనర్ శ్రీనివాస్, ఏఈలు ఆలీషా, ప్రవీణ్‌లతో జనసేన నాయకులు సమావేశమై తాగునీటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో కుళాయిల ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతున్న విషయాన్ని జనసేన నాయకులు అధికారుల వద్ద ప్రస్తావించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. పైపుల లీకేజీల మరమ్మతుల కారణంగా రెండు రోజుల పాటు పట్టణ ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బంది కలిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు. నిన్న (మే 29న) లీకేజీల రిపేరు పనులు పూర్తి చేసి, యధావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు అధికారులు కదారి తమ్మయ్య నాయుడుకు వివరించారు. అలాగే పట్టణ శివారు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డు కాలనీ, సూరంపేట ప్రాంతాలకు ప్రస్తుతం రెండు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా ఆ రెండు ట్యాంకర్ల నీరు సరిపోవట్లేదని, తక్షణమే మూడవ ట్యాంకర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చి నీటిని సరఫరా చేయాలని తమ్మయ్య నాయుడు అధికారులకు సూచించారు. ఆయన సూచనకు సానుకూలంగా స్పందించిన అధికారులు.. మూడవ ట్యాంకర్‌ను కూడా వినియోగించి, పట్టణ పరిధిలో కుళాయిల ద్వారా నీరు అందని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా, కేవలం ప్రజా అవసరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని పట్టణంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని తమ్మయ్య నాయుడు అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులను కలిసిన వారిలో జనసేన నాయకులు కదారి తమ్మయ్య నాయుడుతో పాటు పట్టణ జనసేన వార్డు ఇన్‌ఛార్జ్‌లు మొర్త నాగేంద్ర, ఊటుకూరి దొరబాబు, చేదులూరి అర్జున్, ఆకుల లోవరాజు, రావుల వెంకటేష్, పర్వత నాగేశ్వరరావు, కర్రీ రాజా, పామర్తి మల్లేశ్వరరావు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్



కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సీఎం సిద్ధరామయ్య డీకే పేరును ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా సమర్థించారు. దీంతో కర్ణాటక కాంగ్రెస్ సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐసీసీ పరిశీలకులు ప్రకటించారు. అయితే కేవలం పది నిమిషాల్లోనే సీఎల్పీ భేటీ ముగియడం గమనార్హం.

**జూన్ 3న ప్రమాణ స్వీకారం**

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమాణస్వీకారోత్సవం జూన్ 3న జరగనుంది. ఈ విషయాన్ని కర్ణాటక కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీసీ చంద్రశేఖర్ ప్రకటించారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవం లోక్‌భవన్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరాడంబరంగా నిర్వహించాలనే ఉద్దేశంతోనే సీఎం ప్రమాణస్వీకారోత్సవ వేదికను లోక్‌భవన్‌కు మార్చినట్లు చంద్రశేఖర్ చెప్పారు. ట్రాఫిక్ రద్దీ తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఎవరు కూడా లోక్‌భవన్‌కు రావద్దన్నారు. పార్టీ నిర్ణయానికి అందరూ సహకరించాలని చంద్రశేఖర్ కోరారు.

**గవర్నర్‌తో డీకే భేటీ**

కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం? లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకు?**

శివకుమార్? సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరఫున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం.

**సీఎం మార్పు వల్ల నో యూజ్**

కర్ణాటక కాంగ్రెస్? సర్కార్?పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్? బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు. "ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్?లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్?చంద్ గెహ్లోత్? ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా ఈ రోజు సాయంత్రం జరగనున్న సీఎల్?పీ సమావేశంలో డీకే శివకుమార్?ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

## జాంబవంతుని దేవాయంలో పౌర్ణమి సందర్భంగా సామూహిక హారతి......




**చాగలమర్రి , మే 30( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో పాత బస్టాండ్ సమీపంలో జాంబవంతుని దేవాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ మహిళా కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి ఆధ్వర్యములో పౌర్ణమి సందర్భంగా శనివారం సామూహిక హారతి ఇచ్చారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో జాంబవంతునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , కమిటీ సభ్యులు , సమరసత సేవా ఫౌండేషన్ మండల సహా కన్వీనర్ బచ్చు సునీత , మిట్ట అనిత , తలుపుల సత్యావతి , బోధనం కత్తరపల్లె సుగుణ ,మొక్కలూరు రమ్మంజనమ్మ , మొక్కలూరు నాగేశ్వరి,లక్ష్మయ్య యాదవ్ , బోధనం రాకేష్ యాదవ్ , మోర్సు దస్తగిరి యాదవ్ , రాజేశ్వరి , ఉల్లి అమ్మణ్ణి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళ్లుఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. దిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"15 లక్షలకు పైగా బూత్ స్థాయి ఏజెంట్లు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పర్యవేక్షణలో 11 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ఈ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రూపొందిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నవారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. వారందరూ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒక దానిని తయారుచేయడానికి ఎన్నికల సంఘానికి డిప్యూటేషన్‌పై ఉన్నారు. సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం (మే 30) సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోందని ఆయన స్పష్టం చేశారు. కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉందని ఆయన తెలిపారు. మీడియా సంస్థ 'ఏఎన్ఐ'తో మాట్లాడిన జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆపరేషన్ సింధూర్ ఇంకా కొనసాగుతోంది అని స్పష్టం చేశారు. ప్రస్తుత సరిహద్దు పరిస్థితిని ఆయన తాత్కాలిక ఘర్షణల విరమణగా అభివర్ణించారు. పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే శత్రుదేశానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ భవిష్యత్తులో కొత్త ఆపరేషన్ చేపట్టాల్సి వస్తే, కేవలం ఆర్మీ మాత్రమే కాకుండా ఎయిర్ ఫోర్స్, నావికా దళాలు సైతం ఉమ్మడిగా దాడికి సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. తదుపరి యుద్ధం కోసం త్రివిధ దళాలు 24గంటలు సన్నద్ధతతో ఉన్నాయని, వాటి మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందిస్తున్నామని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రం గురించి మాట్లాడుతూ.. "ప్రస్తుత రోజుల్లో యుద్ధభూమి చాలా పారదర్శకంగా మారింది, మన ప్రతి కదలిక అవతలి వారికి తెలిసిపోతుంది. అందువల్ల సరిహద్దు ప్రాంతాల్లో మన సైనికులను, పౌరులను రక్షించడానికి అవసరమైన వ్యూహాత్మక రక్షణ, సైన్య మోహరింపు విషయంలో మనం చాలా జాగ్రత్తగా ఉండాలి" అని ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, కేవలం సరిహద్దుల్లోనే కాకుండా సమాచార యుద్ధంలో గెలవడం కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. దేశం మొత్తం ఏకమై, అధికారిక సమాచారాన్ని విశ్వసించినప్పుడే సమాచార యుద్ధంలో విజయం సాధించగలమని, అలాంటి ఐక్యత ఉన్న దేశం ఎల్లప్పుడూ యుద్ధంలో గెలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

**అసలేమిటి ఈ ఆపరేషన్ సింధూర్?**

గత ఏడాది, అంటే 2025 మే 7 -- మే 8 మధ్య రాత్రి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి బలమైన ప్రతీకారంగా భారతదేశం 'ఆపరేషన్ సింధూర్'ను ప్రారంభించింది. అంతకుముందు ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్, బైసారన్ లోయలో పాకిస్థాన్ మద్దతు గల ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఉగ్రదాడికి గట్టి బుద్ధి చెప్పడానికే భారత సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా పార్ట్-2 ఆపరేషన్ సింధూర్ 2.0కు కూడా త్రివిధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని ఆర్మీ చీఫ్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

ఉత్తరాఖండ్‌లో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్‌కు భక్తులు పోటెత్తుతున్నారు. బాబా కేదార్‌నాథ్‌ను చూసేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో కేదార్‌నాథ్ ధామ్‌కు వెళ్లే 19 కిలోమీటర్ల పొడవైన కాలినడక (ట్రెక్కింగ్) మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ కాలినడక మార్గంలో నెలకొన్న రద్దీకి సంబంధించిన అనేక వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఇవి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేదార్‌నాథ్ ధామ్ ట్రెక్కింగ్ మార్గంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు తీర్థయాత్ర నిర్వహణ, భక్తుల భద్రతకు సంబంధించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నడక మార్గంలోని భీంబలి, లించోలి, జంగల్‌చట్టి వంటి కీలక ప్రాంతాల్లో దారి అత్యంత ఇరుకుగా ఉండటం వల్ల భక్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఓవైపు వేలాది మంది భక్తులు బాబా కేదార్‌నాథ్ ఆశీస్సుల కోసం కాలినడకన ఈ కఠినమైన యాత్రను సాగిస్తున్నారు. మరోవైపు గుర్రాలు, డోలీలు (పల్లకీలు), స్థానిక సేవా ప్రదాతల రాకపోకలు వివిధ ప్రదేశాలలో రద్దీని మరింత పెంచుతున్నాయి. ఫలితంగా భక్తులు గంటల తరబడి రద్దీలో చిక్కుకుని, ముందుకు సాగడానికి దారి క్లియర్ అయ్యేంత వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, తుంగనాథ్ ధామ్ వద్ద భక్తుల మధ్య జరిగిన ఘర్షణలకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. దీంతో పరిపాలనాపరమైన ఏర్పాట్ల సమర్థతపై తీవ్రమైన చర్చ మొదలైంది. కేథార్‌నాథ్ ధామ్ కాలినడక మార్గంలో రద్దీకి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల్లో భారీ సంఖ్యలో భక్తులు ఒకరి వెనుక ఒకరు అతి దగ్గరగా నిలబడి పొడవైన క్యూలలో వేచి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది. భీంబలి, లించోలి ప్రాంతాల్లో పరిస్థితి మరీ క్లిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ దారి ఇరుకుగా ఉండటం వల్ల రాకపోకలకు తరచుగా అంతరాయాలు కలుగుతున్నాయి. వృద్ధ భక్తులు, మహిళలు, చిన్న పిల్లలతో ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.



## ఓటీటీలో దూసుకెళ్తున్న 'డ్రింకర్ సాయి'

ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ధర్మ మహేశ్ హీరోగా నటించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం 2024 డిసెంబర్‌లో థియేటర్స్‌లో విడుదలై యావరేజ్ టాక్ సంపాదిం చుకుంది. కానీ దాదాపు ఏడాదిన్నర ఓటీటీలోకి వచ్చి.. ఇక్కడ మంచి టాక్‌తో దూసుకెళ్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్-1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్. హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు.




## సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో మ్యూజికల్ కామెడీ.. 'రోమాంచకం' ఫస్ట్ లుక్ రిలీజ్

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్' (రాజూఅతీత్) 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లలో ప్రభాస్ షర్ట్‌లెస్ లుక్‌లో, ఒంటిపై గాయాలు, బ్యాండేజీలతో కనిపించి అభిమానుల్లో భారీ అంచనాలను పెంచేశారు. లాంగ్ హెయిర్, గడ్డం, మీసాలతో ఉన్న ప్రభాస్ లుక్.. సందీప్ వంగా మునుపటి చిత్రం 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్‌ను గుర్తుచేసేలా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాలో తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు.

## రూ.300 కోట్ల క్లబ్‌లోకి 'కరుప్పు'.. బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న సూర్య డివైన్ బ్లాక్‌బస్టర్




తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే రెండు వారాల విజయవంతమైన రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడో వారంలోకి కూడా అదే జోరుతో అడుగుపెట్టింది. సాధారణంగా పెద్ద సినిమాల వసూళ్లు రెండో వారానికే తగ్గుముఖం పడుతుంటాయి. కానీ 'కరుప్పు' మాత్రం వీక్‌డేస్‌లో కూడా బలమైన కలెక్షన్లు నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి.కె. విష్ణు అందించిన అద్భుతమైన విజువల్స్ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. మూడో వారంలో కూడా థియేటర్లలో బలమైన ఆక్యుపెన్సీ కొనసాగుతుండటంతో ఈ చిత్రం ఫైనల్ రన్ ముగిసే సమయానికి మరిన్ని చారిత్రాత్మక రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్య కెరీర్‌లోనే కాకుండా, తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.

## 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్ రిలీజ్.. జూన్ 22 నుండి స్ట్రీమింగ్!




హాలీవుడ్ పాపులర్ ఫాంటసీ డ్రామా సిరీస్ 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. వెస్టరోస్ సామ్రాజ్యంలో ఐరన్ థ్రోన్ కోసం జరిగే భీకర పోరాటాన్ని కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. రక్తపాతం లేకుండా కింగ్స్ ల్యాండింగ్ నగరాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రైలర్ ప్రారంభంలో రాన్యా టార్గేరియన్ చెప్పినప్పటికీ, పరిస్థితులు దానికి భిన్నంగా మారి ఆమె తన డ్రాగన్లు, సైన్యంతో నగరాన్ని ముట్టడించడం, అది అగ్నికీలల్లో చిక్కుకోవడం ఇందులో చూపించారు. ముఖ్యంగా అత్యంత రక్తపాతంతో కూడిన నౌకా యుద్ధంగా పేరొందిన 'బాటిల్ ఆఫ్ ది గల్లెట్'ను ఈ సీజన్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రేజీ సిరీస్ భారతదేశంలో జూన్ 22 నుంచి 'జియోహాట్‌స్టార్' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## యాక్షన్ మోడ్‌లో కరిష్మా కపూర్.. ఆసక్తికరంగా 'బ్రౌన్' ట్రైలర్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, "రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఆమెలో ఎన్నో లోపాలు, బలహీనతలు ఉన్నప్పటికీ, జీవితంలో ముందుకు సాగే పట్టుదల ఉంది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి" అని పేర్కొన్నారు. అలాగే నటుడు జిష్షూ సేన్‌గుప్తా మాట్లాడుతూ, ఈ సిరీస్ కేవలం ఒక సాధారణ సస్పెన్స్ థ్రిల్లర్‌లా కాకుండా, ప్రతి పాత్రలోనూ ఎంతో లోతు, భావోద్వేగాలు ఉంటాయని, కోల్‌కతా నగరం ఈ కథలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,